నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
గురువారం | 01 ఆగష్టు 2024 | www.navatelangana.com

జీహెచ్ఎంసీ మేయర్‌ని కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మిని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. సండే మార్కెట్ బస్సురూట్ రోడ్ వెడల్పు, ఓల్డ్ రామచంద్రాపురంలో ఉన్న రాయసముద్రం చెరువు సుందరీకరణ, మీట్ మార్కెట్, మల్టీ పర్పస్ స్పోర్ట్స్ ప్రాంగణం, హిందూ శ్మశాన వాటిక, సీసీరోడ్‌ల కోసం నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. రామచంద్రాపురం డివిజన్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మేయర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో నూతన బ్యాంకు శాఖలు ఏర్పాటు కావడం హర్షణీయమని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని నవ్య కాలనీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈనాడు బ్యాంకు శాఖను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఎదిగిన అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం వివిధ బ్యాంకులు తమ శాఖలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మెన్ గోపీచంద్, సీఈవో తులసి ప్రసాద్, కౌన్సిలర్ కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, సీనియర్ నాయకులు తుమ్మల ప్రభాకర రెడ్డి, చౌటకూరి మహిపాల్ రెడ్డి, దాస్ యాదవ్, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఫైనాన్స్' వేధింపులు

- ఈఎంఐలు కట్టలేక వీధిన పడుతున్న కుటుంబాలు
- మొదట్లో అప్పు ఇస్తమని బుజ్జగింపులు
- ఈఎంఐ ఆలస్యమైతే బెదిరింపులు
- అసలు కంటే వడ్డే అధికం
- పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు
- ఫైనాన్స్ సంస్థల వేధింపులు ఆపాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'అప్పు కట్టకపోతే ఇల్లు జప్తు చేస్తం. ఊర్లో దండోరా వేయిస్తం. ఇంటి ముందు టెంట్ వేస్తం. ఇంటికి తాళమేస్తం. వీరు చావండీ బతకండి.. మాకేంటీ..? మీరెవరికైనా ఫిర్యాదు కండి. సీఎంను తీసుకొచ్చినా ఏమీ కాదు. అప్పు కట్టి తీరాల్సిందే' ఇదీ.. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల వడ్డీ వ్యాపార వసూళ్ల దందా తీరు. ఆర్థిక సమస్యలు, కుటుంబ అవసరాలరీత్యా ఇబ్బంది పడుతున్న వాళ్లను గుర్తించడం.. తక్కువ వడ్డీకే ఎలాంటి ష్యూరిటీలు లేకపోయినా సులభ వాయిదాల్లో అప్పు తీర్చే అవకాశం కల్పిస్తమంటూ మెసేజ్‌లు.. తియ్యటి మాటలతో కరిగిపోవాల్సిందే.. ఆర్థిక ఇబ్బందులతో అప్పుకు అంగీకరించామో..! ఇక బలి పశువులైనట్టే. ఎంత కట్టినా అప్పు తీరదు. ఏదైనా ఇబ్బందొచ్చి ఈఎంఐ ఆగితే ఫైనాన్స్ కంపెనీ జులుం షురూ.. కలెక్షన్ ఇన్‌చార్జీల వేధింపులు తాళలేని బాధితులు వీధిన పడుతున్నారు.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన తుడుం రాజు, శ్రావణి దంపతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో డ్రైవర్‌గా కుటుంబాన్ని నెట్టుకొస్తున్న రాజు తనకున్న ఇంటిని ష్యూరిటీగా పెట్టి ఏపీఏసీఎఫ్ఎస్ ఫైనాన్స్ సంస్థ నుంచి రూ.3 లక్షలు తీసుకున్నాడు. వడ్డీ అసలు తీర్చేందుకు 5 సంవత్సరాల పాటు ఈఎంఐలు చెల్లించేలా ఒప్పందం జరిగింది.. ప్రతి నెలా రూ.8957 చొప్పున ఈఎంఐ చెల్లించాలి. క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లిస్తూ వచ్చారు. రూ.2 లక్షల వరకు అప్పు తీర్చారు. ఇటీవల రాజుకు అనారోగ్య సమస్య తలెత్తి ఆటో నడపలేక ఆస్పత్రి పాలయ్యాడు. మూడు ఈఎంఐలు కట్టలేదు. భార్య శ్రావణి సైతం ప్రయివేట్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. భార్యాభర్తలకు వచ్చే ఆదాయంతో ఇద్దరు పిల్లల్ని పోషిస్తూ వస్తున్న క్రమంలో ఆరోగ్య సమస్య రావడంతో ఫైనాన్స్‌లో తీసుకున్న అప్పు ఈఎంఐలు కట్టడంలో ఇబ్బందులెదురయ్యాయి. దీంతో సదరు ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు రోజూ ఫోన్లు చేసి ఒత్తిడి చేశారు. కొంత సమయం ఇస్తే పెండింగ్ వాయిదాలు చెల్లిస్తామని భార్యాభర్తలిద్దరూ బతిమిలాడినా ససేమిరా అంగీకరించలేదు. అప్పు కట్టకపోతే గురువారం ఇంటికి తాళం వేస్తామని బెదిరించినట్టు వాపోయారు. రేపటి లోగా అప్పు చెల్లించకపోతే ఇంటిని స్వాధీనం చేసుకుంటామని హుకుం జారీ చేసినట్టు కన్నీరు పెట్టుకున్నారు. పేమెంట్ చేయకపోతే ఇంటికి పెయింట్ వేసి విక్రయిస్తామంటూ జులుం ప్రదర్శించారని.. స్కూల్‌కు వెళ్లిన ఇద్దరు పిల్లలు ఇంటికి వచ్చేలోపు ఇంటికి తాళం వేస్తే తమ పరిస్థితి ఏంటని రాజు, శ్రావణి ఆందోళన చెందుతున్నారు. ఫైనాన్స్ వాళ్ల వేధింపులకు తోడు ఇంటికి తాళం వేస్తే ఊర్లో ఎదురవ్వబోయే అవమానాలను తల్చుకుని ఏడుస్తూ సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ నాయకుల్ని కలిసి సహాయం కోరారు. దీంతో సంగారెడ్డి ఎస్పీ, డీఎస్పీని కలిసి ఏపీఏసీఎఫ్ఎస్ సంస్థ వేధింపుల గురించి ఫిర్యాదు చేశారు. ఇది ఒక్క రాజు, శ్రావణి ఎదుర్కొంటున్న సమస్యనే కాదు. ఆర్థిక ఇబ్బందులతో ఫైనాన్స్ అప్పుల పాలైన అనేక మంది సమస్య.

మాఫీయాగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు పుట్టగొడుల్లా పుట్టుకొస్తున్నాయి. ఎక్కడో ఓ చిన్న కార్యాలయం పెట్టి ఊరూరా కంపెనీ ప్రతినిధుల్ని తిప్పుతున్నారు. ఫోన్ నెంబర్లు సేకరించి అప్పులు అంటగడుతున్నారు. అప్పు పుట్టడం తేలిక అంటూ అనేక షరతులతో కూడిన డ్యాక్యుమెంట్స్‌పై సంతకాలు తీసుకుంటారు. ఆ పత్రాల్లో ఎలాంటి షరతులు విధించారో అప్పు తీసుకునే వారికి తెల్పరు. తెల్సినా ప్రశ్నిస్తే.. అప్పు ఇవ్వరనే భయంతో సంతకాలు పెట్టిస్తూ అప్పు పొందేలా చేస్తున్నారు. ఈఎంఐ వసూలు చేసే సమయంలో అసలు సినిమా చూపిస్తున్నారు. ఏదైనా ఇబ్బంది వచ్చి వాయిదాలు కట్టలేకపోతే ఆరు నెలల వరకు ఎలాంటి నోటీసులూ జారీ చేయకూడదు. కానీ...! ఒక్క వాయిదా ఆగిపోతే మాఫీలా ఇంటి మీద పడి వేధింపులకు పాల్పడుతున్నారు.



ఇంటికి తాళం వేస్తామంటుండ్రు: రాజు, శ్రావణి



ఏపీఏసీఎఫ్ఎస్ సంస్థలో రూ.3 లక్షల అప్పు తీసుకున్నం. ఇప్పటికే రూ.2 లక్షల వరకు చెల్లించాం. ఆరోగ్య సమస్యతో ఈఎంఐలు చెల్లించలేదు. ఆస్పత్రిపాలై ఆటో నడపలేదు. సమయమిస్తే ఈఎంఐలు చెల్లిస్తామని వేడుకున్నా వినట్లేదు. ఇంటికి తాళం వేసి వేలం వేస్తమని బెదిరించారు. దిక్కుతోచని పరిస్థితిలో పోలీసులకు ఫిర్యాదు చేశాం. మాకు కొంత సమయమిస్తే తీసుకున్న అప్పు చెల్లిస్తం.

ఫైనాన్స్ వేధింపులు ఆపాలి: సీపీఐ(ఎం)

ఏపీఏసీఎఫ్ఎస్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు తుడుం రాజు, శ్రావణి దంపతుల్ని వేధింపులకు గురి చేయడం ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.యాదగిరి, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శులు అనిల్, అశోక్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో వారు ఎస్పీ, డీఎస్పీలను కలిసి ఫిర్యాదు చేశారు. అధిక వడ్డీలకు అప్పులిచ్చి ఒకటి రెండు వాయిదాలు చెల్లించకపోతే ఇంటికి తాళం వేస్తామని, వేలం వేసి స్వాధీనం చేసుకుంటామని బెదిరించడం సరైంది కాదన్నారు. సమయమిస్తే అప్పు చెల్లిస్తామని బాధితులు చెప్పినా వినకుండా ఇంటిని ఖాళీ చేయాలనడం తగదన్నారు. అధిక వడ్డీ వసూలు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో ప్రవేశాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ పేరిట ఇటీవల ప్రారంభించిన కొత్త కోర్సులో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఐ.బీ.రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మెడిక్ జోన్ (ఏఎంటీజెడ్), అకాడమీ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ (ఏహెచ్ఏ)ల సంయుక్త సహకారంతో దీనిని ప్రారంభించామన్నారు. ఆరోగ్య పరిరక్షణకు తదుపరి తరం నాయకులను రూపొందించే లక్ష్యంతో ఈ రెండేళ్ల పూర్తికాల ఎంబీ ఏ కోర్సును ఆరంభించామని, ఆరోగ్య సంరక్షణ రంగంలోని చిక్కులతో అధునాతన నిర్వహణ పద్ధతులను ఇది అనుసంధానిస్తుందని డాక్టర్ రాజు తెలిపారు. హెల్త్ కేర్ పరిశ్రమ నిపుణులతో అనుసంధానం కావడానికి, ఆరోగ్య పరిరక్షణ రంగంలోని ఆధునిక ధోరణలతో పాటు ఆ రంగ అభివృద్ధిపై కూడా అవగాహన ఏర్పరచుకునే వీలుందన్నారు. ఈ కోర్సు చదవాలనుకునే ఔత్సాహికులు గీతం వెబ్ సైట్ (https://apply.gitam.edu) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని డాక్టర్ రాజు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు, ఆర్థిక అవసరం ఉన్నవారికి ఉపకార వేతనాలు (స్కాలర్‌షిప్‌లు) అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత, ప్రవేశ వివరాలు, స్కాలర్‌షిప్ గురించి మరింత సమాచారం కోసం పి.మల్లేశ్వరరావు 9948877755ని సంప్రదించాలని సూచించారు.

కంగ్టి గిరిజన గురుకులంలో నేడు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలో కొనసాగుతున్న గిరిజన గురుకుల పాఠశాలలో నేడు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 3సీట్లు, 7లో 1, ఎనమిదిలో 2సీట్లు, 9వతరగతిలో 8,సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉదయం 10గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-సిర్గాపూర్

మండల కేంద్రమైన సిర్గాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాయిలు కుమారుడు వినయ్ కొన్ని రోజులుగా అనరోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిర్గాపూర్ తాజా మాజీ జెడ్పీటీసీ రాఘవరెడ్డి బుధవారం మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఆయనవెంట గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

విద్యా ప్రమాణాలు పెంచేందుకు శిక్షణా తరగతులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యా ప్రమాణాల పెంపు కోసం మండలంలోని మిర్జాపూర్(బి), మెటలకుంట 50శాతం కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించినట్టు మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. 3,6,9 తరగతుల విద్యార్థులకు నవంబర్‌లో గణిత, ఆంగ్లం, సామాన్య శాస్త్రం, పరీక్షలు జరుగుతాయని.. వాటి ద్వారా విద్యార్థుల నైపుణ్య ఎంతమేర పెరిగింతో అర్థమవుతుందన్నారు. నేడు(గురువారం) కూడా శిక్షణా తరగతులు కొనసాగుతాయని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ గురునాథ్, ఆర్పీలు మురళీధర్, కాశీనాథ్, శంకర్, ఆయా కాంప్లెక్స్ హెచ్ఎం రాజిరెడ్డి, రాజ్ కుమార్, సీఆర్పి రవి, విజయ కుమారి, నిర్మలా, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇషాంత్‌రెడ్డి బలిదానం వృథా కానివ్వబోం..



నవతెలంగాణ-జహీరాబాద్

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం అమరుడైన ఇశాంత్‌రెడ్డి బలిదానాన్ని వృథా కానివ్వబోమని యూత్ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి అన్నారు. న్యాల్కల్ మండలంలోని బసంత్‌పూర్ గ్రామానికి చెందిన ఇషాంత్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో ఇషాంత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ళ నాగిరెడ్డి, జి.కిరణ్ కుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, అక్షయ్ జాడే, జగదీశ్వర్ రెడ్డి,పవన్, శరణు,అర్షద్ ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



నవతెలంగాణ-రాయికోడ్

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని తాజా మాజీ వైస్ ఎంపీపీ మమతా అశోక్ అన్నారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామపంచాయతీలో బదిలీపై వెళుతున్న సెక్రటరీ పాండును పూలమాల, శాలువాలతో బుధవారం సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉద్యోగులు గ్రామంలో చేసిన అభివృద్ధినీ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచు కుంటారన్నారు. పాండు తమ గ్రామంలో చేసిన సేవలను గుర్తుచేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ హనుమంతు, గ్రామ నాయకులు శేఖర్, చిరంజీవి, లింగమయ్య గంజి విట్టల్, మాజీ ఎంపీటీసీ ఆనంద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


మాజీ సర్పంచ్ జోగినాథ్‌కు ఘన నివాళ్లు..



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాకూరి జోగినాథ్ 5వ వర్ధంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. 1వ వార్డు కౌన్సిలర్ డాకూరి శంకర్, మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం ఆధ్వర్యంలో జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్,కౌన్సిలర్స్ రంగ సురేష్, కొరబోయిన నాగరాజు, నాయకులు పటోళ్ల ప్రవీణ్, చిట్యాల మధు, శరత్ బాబు, లక్ష్మణ్, సత్యం, రాజశేఖర్, కృష్ణ,చింతకుంట శివ,కొత్త శ్రీనివాస్,గోహెర్ అలీ,అరిగే రాములు,సందీప్ గౌడ్,అల్లే యాదగిరి, సైలాన్,పోచయ్య, అబ్బాస్, నందు, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహంకాళీ మాత ఊరేగింపు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరీ ఆలయం వద్ద మహంకాళి అమ్మవారి ఊరేగింపును బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపు క్లాక్ టవర్, గౌనిల మీదుగా పోచమ్మ దేవాలయం వరకు చేరుకుంది. డోలు చప్పళ్లతో , బోనం నృత్య ప్రదర్శన, పోతురాజులు నృత్యాలు, డీజే సౌండ్ పాటలకు అను గుణంగా యువకుల ఆటలతో ఘనంగా కొనసాగించారు. ఆ వార్డు మహిళలు ఉదయం ఇంటింటికి బోనాలు తీసి, అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివ శేఖర్, 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన, నాగరాజు (నాని), నాయకులు డాకూరి అశోక్, వెంకటేశం, నాగులపల్లి దశరథ్, అంజనేయులు, నర్సింలు, ప్రభు, శ్రీధర్, అనిల్, వినయ్‌గౌడ్, మల్లేశం, రమేష్, సత్యం, రాకేష్, శంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం అరెస్టులే.. ఇదేం పద్ధతి?



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి..హక్కుల కోసం పోరాడుతున్న సంఘాల నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం అరెస్టులు చేయించడం ఏమిటని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పటాన్‌చెరు పోలీస్‌లు అరెస్టు చేసిన సివిల్ సప్లై కార్మికులను ఆయన కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిత్యం అరెస్టులు ఏమిటి అని మండిపడ్డారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోతుందని, వెంటనే అరెస్టుల పద్ధతిని మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులను, మధ్యాహ్న భోజన కార్మికులను, మెడికల్ ఉద్యోగులను రకరకాల వారిని అనేక చోట్ల అరెస్టు చేశారన్నారు. జిల్లాలో పటాన్ చెరు, సంగారెడ్డి, సదాశివ పేట తో పాటు పలు పోలీస్ స్టేషన్లో ముందస్తు అరెస్టులు చేశారని ఇది సరికాదన్నారు. నిత్యం హైదరాబాద్ ధర్నాలకు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేస్తున్నదని దుయ్యబట్టారు. ఈ అరెస్టుల పద్ధతి వెంటనే మానుకోవాలన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా ధర్నాలు, నిరసనలు చేసిన సంగతి అప్పుడే మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఈ అరెస్టుల పద్ధతి ఆపకపోతే కార్మిక వర్గం కన్నెర్ర చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

సురక్షితంగా గమ్యానికి చేర్చిన వారే నిజమైన 'డ్రైవర్'



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రమాదాలు చేయకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చే వారే నిజమైన డ్రైవర్‌లు అని ఎంపీఐ వెంకటయ్య అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో బుధవారం నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఎంతోమంది డ్రైవర్లు ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రయాణీకులను సురక్షితంగా గమ్యాలకు చేర్చారని.. కాబట్టే నేడు ఆర్టీసీ సంస్థకు ఎంతో గొప్ప పేరు ఉందన్నారు. ప్రస్తుత ఎండి సజ్జనార్ ఆర్టీసీని అభివృద్ధి చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. కార్మికుల్లో నైపుణ్యాన్ని పెంచడంతోపాటు.. మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం హర్షించదగ్గ విషయమ న్నారు. అనంతరం క్రీడా పోటీలో గెలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ప్రమాద వారోత్సవాల సందర్భంగా డిపోలో ప్రమాదాలు చేయ కుండా తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న డ్రైవర్లు శంకరయ్య, వినోదయ్యలకు నగదు బహుమతులను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం మహమ్మద్ షరీఫ్, సీఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

'సింగూరు నీటి'పై ఆశలు గల్లంతు

- గతేడాది ఇదే సమయానికి నీటితో కళకళలాడిన ప్రాజెక్ట్..
- ఈసారి సగానికి సగం పడిపోయిన నీటిమట్టం
- ప్రాజెక్ట్‌పై ఆధారపడిన రైతులకు ఈయేడు తప్పని తిప్పలు



నవతెలంగాణ-పుల్కల్

ఈయేడు వర్షాలు సమృద్ధిగా పడకపోవడంతో సింగూరు ప్రాజెక్ట్‌పై ఆధారపడి సాగు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు.. ప్రతీయేడు ఇదివరకే పరవాళ్ళు తొక్కేది. కానీ ఈసారి సమృద్ధిగా వర్షాలు కురకపో వడంతో ప్రాజెక్టులో నీటిమట్టం పూర్తిగా పడిపోయింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 14.662 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నదని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. అందులో నుంచి ప్రతీరోజు మిషన్ భగీరథ ద్వారా 80 క్యూసెక్కుల నీరు ఇతర ప్రాంతాల ప్రజలకు తాగడానికి వెళ్తున్నదన్నారు. దాంతో ప్రతీయేడు లాగా ఎడమ కాలువ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీటిని ఈసారి అందించలేమని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు కురిసిన వర్షాల వల్ల ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 1074 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 391 క్యూసెక్కులు ఉన్నదన్నారు. కాబట్టి సింగూరు ఎడమ కాలువపై ఆధారపడ్డ రైతులకు ఈసారి సాగునీరు రాకపోవచ్చని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. దాంతో పంట సాగు చేసిన రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని.. సాగునీరు లేకుంటే పంట ఎలా పండుతుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా వర్షాలు సమృద్ధిగా పడాలని ఆశాగా ఎదురుచూస్తున్నారు.

ఏపీ ఏసీఎఫ్ఎస్ ఫైనాన్స్ సంస్థ వేధింపులు ఆపాలి

- ఈఎంఐలు చెల్లిస్తామని చెప్పినా.. ఇంటికి తాళాలు వేస్తామని బెదిరించడం సరికాదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని ఎపక్ ఫైనాన్స్ సంస్థ వేధింపులు వెంటనే ఆపాలని, ఈఎంఐ చెల్లిస్తామని చెప్పినప్పటికీ.. ఇంటికి తాళాలు వేస్తామని బెదిరింపులకు పాల్పడం దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో బాధితుడు తుడుము రాజు, శ్రావణితో కలిసి మానిక్ మాట్లాడారు. కొండాపూర్ మండలం ఆనంతసాగర్ గ్రామానికి చెందిన తుడుము రాజు రెండేండ్ల క్రితం లోన్ తీసుకున్నాడన్నారు. రెండేండ్లుగా ఈఎంఐలు సరిగానే చెల్లిస్తూ వచ్చిన ప్పటికీ.. కుటుంబ సభ్యులకు అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తి నాలుగు నెలలుగా ఈఎంఐలు కట్టలేకపోయాడు. దాంతో నోటీసులు ఇస్తామని, ఇంటికి తాళాలు వేస్తామని, ఊర్లో సాటింపు, చేస్తామని, పత్రికల్లో వేస్తామని సదరు ఫైనాన్స్ వారు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. రెండు మూడు రోజులు సమయం ఇస్తే.. చెల్లిస్తామని చెబుతున్నా వినకుండా వారి హెడ్ ఆఫీస్ కలకత్తాకు పోయి మాట్లాడుకోవాలని చెప్పడం దుర్మార్గమన్నారు. అపక్ ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వినియోగదారులను వేధింపులకు పాల్పడుతున్న ఫైనాన్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేధింపులు ఆపకపోతే ఫైనాన్స్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి పట్టణ కార్యదర్శి యాదగిరి, నాయకులు అశోక్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, న్యాయవాది సుభాష్, డీవైఎఫ్ఐ నాయకులు సాయికుమార్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ సెల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల వ్యవసాయ సంచాలకు వసంత సుగుణ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీకి సంబంధించి గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా మొదటి విడత రుణమాఫీ పూర్తికాగా రెండో విడత రుణమాఫీ ప్రారంభించారన్నారు. అదేవిధంగా నూతనంగా పట్టా పొందిన రైతులు రైతు బీమా కొరకు ఆగస్టు 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తీర్ణ అధికారులుశ్రీలత, కావేరి, గణేష్, రైతులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసయానికి అధిక నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-కొండాపూర్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి.. వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కొండాపూర్ మండల కేంద్రంలో బుధవారం కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. ఇటీవల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. వ్యవసాయ రంగానికి భారతదేశ రైతాంగానికి భారంగా ఉందన్నారు. తక్షణమే బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో మద్దతు ధరల చట్టం గురించి మాట్లాడలేదన్నారు. రైతాంగానికి మద్దతు ధరల కోసం స్వామినాథన్ సూచించిన సిఫారసులు అమలు చేయకుండా ఆయనకు భారతరత్న ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. స్వామినాథన్ సిఫారసుల్ని అమలు చేయాలని, అప్పుడే ఆయనకు నిజమైన గౌరవం ఇచ్చినట్టు అవుతుందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారంగా నిర్ణయించామని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కేరళలో మాదిరిగా దేశవ్యాప్తంగా రైతు రుణ విమోచన కమిషన్ చట్టం చేసి పార్లమెంటులో ఆవెూదించాలన్నారు. మద్దతు ధరల కూడా పార్లమెంటులో చట్టం చేయాలన్నారు. పంటలను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఫసల్ బీమా పంటల ఇన్సూరెన్స్ పథకం కూడా ప్రైవేటు కంపెనీలకే లాభాలు తెచ్చిపెడుతున్నాయని దానిని మార్చి రైతాంగానికి మేలు జరిగే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. రెండు లక్షల వరకు మొత్తం రుణాన్ని మాఫీ చేయాలన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త రుణాలు ఇచ్చేలా కలెక్టర్, అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ మహేష్, అర్జున్, శ్రీకాంత్, అనిల్ పాల్గొన్నారు.

రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

- బస్తీబాటలో సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

వైద్యశాలలు, పాఠశాలలకు వెళ్లే రోడ్లు సైతం అధ్వానంగా ఉన్నాయని.. వెంటనే ఆ రోడ్లకు మరమ్మత్తు చేపట్టాలని సీపీఐ(ఎం) ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. బస్తీబాటలో భాగంగా మూడో రోజైన బుధవారం దత్తగిరి కాలని, చెన్నారెడ్డినగర్, ఆదర్శనగర్, వసంత్ విహార్ తదితర కాలనీల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దత్తగిరి కాలనీలో ఉన్న ప్రగతి హస్పిటల్ వెళ్లేందుకు రోడ్డు బాగోలేదని.. చినుకు పడితే బురదమయంగా మారుతున్న రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెన్నారెడ్డి నగర్, వసంత్ విహార్‌లలో విద్యాసంస్థలకు వెళ్ళే దారులు కూడా దారుణంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా ఓపెన్ ప్లాట్‌లలో పిచ్చి మొక్కలు పేరుకు పోయి.. విష సర్పాలకు ఆవాసంగా నిలుస్తున్నదన్నారు. నీరు నిల్వ ఉండ డంతో.. ఈగలు, దోమలు ప్రబలి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి.. దోమల మందు పిచికారి చేయించాలన్నారు. అలాగే ప్లాట్లల్లో నెలకొన్న చెత్తా చెదారాన్ని తొలగించే చర్యలు చేపట్టాలన్నారు.రోడ్లకు మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సలీముద్దీన్, నరేష్,రాజు, ముత్తాబీర్, శివరామరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాన్విట యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల శాన్విట బయో ఆర్గానిక్ పరిశ్రమలో కక్షపూరితంగా కార్మికులను విధుల్లో నుంచి తొలగించారని.. వారిని వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమ ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కొండాపూర్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.బాబురావు మాట్లాడుతూ.. శాన్విట యాజమాన్యం కక్షపూరితంగా 25 మంది కార్మికులను తొలగించిందని మండిపడ్డారు. కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించకుండా, కార్మిక చట్టాలు అమలు చేయకుండా, కార్మికులను నిత్యం శ్రమ దోపిడీ చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమ నడుస్తున్నా.. లేబర్ ఆఫీసర్ పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కారం చేయాలని నిలదీసినందుకు కార్మికులను తొలగించడం దుర్మార్గమన్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని.. కార్మికుల జీవితాలతో ఆటలు ఆడుతున్న శాన్విట పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులను విధుల్లోకి తీసుకునేంతవరకు సీఐటీయూ కొండాపూర్ పారిశ్రామిక క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, మహిపాల్ కార్మికులు అడివయ్యా, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డినగర్‌లో డ్రయినేజీ సమస్య పరిష్కరిస్తాం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. గత కొన్ని రోజులుగా కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. కొందరు మ్యాన్‌హోల్‌లు కనబడకుండా చేయడంతో.. జామ్ అయి పనులు చేయడానికి ఇబ్బందిగా తయారైందని కార్పొరేటర్ తెలిపారు. వెంటనే మ్యాన్‌హోల్‌లు కనబడేలా ఇంటి యజమానులు వాటిపై ఏమి ఉంచొద్దన్నారు. అధికారులు వెంటనే తమ సిబ్బందితో జామ్ అయిన పైప్‌లైన్‌లు అన్నింటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జగన్నాథ్‌రెడ్డి, తిరుమల గౌడ్, వాసుదేవ్, జనార్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సహదేవ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ ఐడి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-జోగిపేట

ఫేక్ ఐడి ఉపయోగించి అవాస్తవ ఫిర్యాదులు చేస్తున్న దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆందోల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు జోగిపేట ఎస్సై పాండుకు ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆందోల్ నియోజకవర్గం ఆర్‌టీవీ రిపోర్టర్‌గా పనిచేస్తున్న సందీప్ కుమార్‌పై ఫేక్‌ఐడితో అతని యాజమాన్యానికి ఫేస్బుక్ ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేయడం తగదన్నారు. ఫేక్ ఐడి సోనూసుద్ పేరుతో నిర్వహిస్తున్న దుండగులను వెంటనే గుర్తించాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు జి. సంతోష్ కుమార్, రాజు, షాహిద్ పాష, మెట్టు రమేష్, సందీప్, మన్నే రాజు, నర్సింలు పలువురు ఉన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (ఆగస్టు 1వ తేదీ నుంచి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అరెస్టులను ఖండించిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో వివిధ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం ఛలో అసెంబ్లీ పిలుపుల సందర్భంగా వెళ్తున్న క్రమంలో ఉద్యోగస్తులు, కార్మికులతో పాటు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అర్ధరాత్రి వేళలో ఇండ్లకు వెళ్ళి అరెస్టులు చేయడం సరికాదని, ఈ చర్యలను సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యలు నెరవేర్చాలని సీపీఐ(ఎం) కోరుతున్నదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేసుకునేందుకు అనుమతించాలని, అక్రమ అరెస్టులు ఆపాలని కోరారు. ప్రజా పోరాటాలను నిర్బంధాలతో ఆపాలని చూడటం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిపై నిర్బంధం మోపడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ కోరుతున్నదన్నారు.

నూతన తహసీల్దార్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-కల్హేర్

వికారాబాద్ జిల్లా నుంచి కల్హేర్ మండలానికి బదిలీపై వచ్చిన నూతన తహసిల్దార్ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు జి.దేవ దాస్, కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు బూరుగుల పోచయ్య ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రించాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్, లతీఫ్, శ్రీనివాస్, రాఘవేందర్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.



అలాగే తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామ్‌సింగ్ కలిసి తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు అలీ, కల్హేర్ మండల మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, తాజా మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, లచ్చవ్వబాలయ్య, శ్రావణ్ కుమార్, నవాబ్ పటేల్, మండల కో ఆప్షన్ గని, ఆర్ఐ మల్లేశం, రైతుబంధు విలేజ్ అధ్యక్షులు నరసింహ గౌడ్, పేరయ్య, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

రెండో విడత కూడా రుణమాఫీ చేయడం పట్ల నారాయణఖేడ్ మండల్ లోని బాణాపూర్ గ్రామానికి చెందిన రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొలి, రెండు విడతలో లబ్ధి పొందిన రైతులు, కాంగ్రెసు నాయకులు దుర్గయ్య కార్యకర్తలు, కాంగ్రెసు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు ఏకే ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో నివసించే ఎండి మునవర్ కొన్ని రోజులుగా లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మునవర్‌కు ఏకే ఫౌండేషన్ చైర్మెన్ షేక్ అబ్దుల్ ఖదీర్ బుధవారం తన వంతు సాయంగా పది వేల రూపాయలు వైద్య ఖర్చుల కోసం అందజేశారు. ఈ సందర్భంగా ఏకే ఫౌండేషన్ చైర్మెన్ అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ.. రామచంద్రాపురం ప్రాంతంలో నిరుపేదలకు ఎలాంటి కష్టం వచ్చినా ఏకే ఫౌండేషన్ ముందుండి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

మిర్జాపూర్(బి) పాఠశాలలో ప్రతీవారం వినూత్న కార్యక్రమం



నవతెలంగాణ-న్యాల్‌కల్

చిన్నప్పటి నుంచే విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెంపొందించాలనే ఉద్దేశంతో మండలంలోని మిర్జాపూర్(బి) ప్రభుత్వ పాఠశాలలోని 6-10 తరగతుల విద్యార్థులకు ప్రతీవారం ఓ వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు హెచ్ఎం రాజ్‌కుమార్ తెలిపారు. అందులో భాగంగా బుధవారం 'నేనే సర్పంచ్ అయితే.. గ్రామాల్లోని సమస్యలు ఎలా పరిష్కరిస్తా' అనే అంశంపై కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. వారికి తోచిన విషయాన్ని వెలిబుచ్చారు.

ఖలీల్‌పూర్‌లో బోనాల సందడి..



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామంలో బుధవారం ఊరడమ్మ, కేశమ్మ గ్రామ దేవతలకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుల మధ్య పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. ఈ యేడు వర్షాలు మంచిగా పడి.. పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. అనంతరం చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హత్నూర

దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు మండల పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 26 ఏండ్ల తర్వాత స్నేహితులంతా మళ్లీ కలుసుకోవడంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు. నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఫకీర్ మహమ్మద్ నవాబ్ రెడ్డి, విట్టల్, రాములు, నర్సింలు, శివానంద్, శ్రీనివాస్‌లను శాలువతో సన్మానించారు.

బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-కొండాపూర్

కొండాపూర్ మండల బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని మండల కేంద్రంలో శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యమానికి జిల్లా అధికార ప్రతినిధి డా.రాజు గౌడ్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 620 హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ మర్చిపోయిందన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, సీనియర్ నాయ కులూ మల్లేశం, వేమరెడ్డి, మాల్కపూర్ మాజీ సర్పంచ్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలి

- కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

డ్రగ్స్ నిర్మూలన కోసం అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రగ్ నిర్మూలనే లక్ష్యంగా 'నషా ముక్త్ భారత్ పఖ్వారా' కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వ్యవధిలో ఎలాంటి పాన్‌షాప్‌లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉండటానికి వీలులేదన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో నెలవారి పేరెంట్ టీచర్ మీటింగ్‌లో భాగంగా డ్రగ్ నిర్మూలన గురించి చర్చించాలని, విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారా అని, వారి కదలికలను గమనించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్ళు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని,



విద్యార్థులు డ్రగ్ బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ తమ తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా వుంచాలని, ప్రతినెల ఇన్‌స్పెక్షన్ చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు సూచించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతర్ పంటగా వేసిన సంబంధిత రైతుల భూమిని జప్తు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా ఎస్-ఎన్ఏ బి: 8712656777కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ ల్లో చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. వివిధ శాఖల మధ్య సమన్వయనంతో సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకోవడం వలన గంజాయి, డ్రగ్ సంబంధిత తదితర నేరాలలో సత్‌ఫలితాలు రాబట్టవచ్చు అన్నారు. డ్రగ్ నిర్మూలకై జిల్లా పోలీసు శాఖ తరపున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. సోషల్ మీడియా పోస్టర్ల ద్వారా చైతన్య పరచడం జరుగుతుంది అన్నారు. డ్రగ్, గంజాయి సాగు, అక్రమ రవాణాపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతూ.. జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతున్నారు. డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడమే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్ళు ఉన్నట్లైతే ఎస్-ఎన్ఏ బి : 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సేవాలు 24ఐ7 అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ రమేష్, అదనపు కలెక్టర్ మాధురి, ఎక్సైజ్ కమిషనర్ నవీన్ చంద్ర, డీఎంఅండ్‌హెచ్ఓ గాయత్రి దేవి, డీఈఓ వెంకటేశ్వర్లు, వివిధ విద్యాసంస్థలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల పండగ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బోనాల పండ గను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణు వర్ధన్‌రెడ్డి నాయకత్వంలో ఉత్సవాలు స్థానిక అస్తాబల్ లో గల దుర్గావ వాత ఆలయంలో మహిళ న్యాయ వాదు లు బోనాలు సమర్పించారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్య వర్గం తో పా టు పలువురు న్యాయవాదులు స్థానిక వైఎంఆర్ గార్డెన్‌లో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో లేడీ రిప్రజెంటేటివ్ అల్లం లలిత న్యాయవాదులు అనసూయ, మంజుల,అనురాధరెడ్డి, శ్రీలత,సౌజన్య, సింధుజ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని పలువురి ఆందోళన

నవతెలంగాణ-మనూర్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే చేపట్టిన రెండో విడతలోనూ రుణమాఫీ కాలేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ అయిన వారికే మళ్లీ అయింది తప్పా.. మిగతా వారికి కాలేదని ఆరోపిస్తు న్నారు. పేర్లు తప్పు ఉండడం వల్ల కూడా రుణమాఫీ జర్గ్లే దని పలువురు చెబుతున్నారు. దాంతో రుణమాఫీ జరగని రైతులు అధికారులు చుట్టూ తిరుగుతున్నారు.చివరి విడతలోనైనా జరుగుతుందా లేదా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నేటి నుంచి ఈనెల 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సీడీపీఓలు, వైద్యశాఖ అధికారులతో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ..'అంతరాలను తొలగించి తల్లి ప్రాముఖ్యతను చాటుదాం' అనే థీమ్‌తో ప్రతీ అంగన్వాడి సెంటర్ల పరిధిలో, సబ్ సెంటర్స్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలు జిల్లా పంచాయితీ కార్యాలయం, డీఆర్డిఏ మెప్మా, ఆరోగ్య శాఖ సిబ్బంది, పత్రిక, డిటల్ మీడియా, సోషల్ మీడియా సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. జిల్లాలో ప్రసవాలు 100శాతం ఆసుపతులలో జరిపించాలని ఆదేశించారు. ముర్రు పాలు పట్టించే విధానం - 58శాతం మాత్రమే అవగాహన వుందన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే గర్భిణులు, బాలింతలను, కితర బాలికలను వృద్దులను, కుటుంబ సభ్యులను, పి ఆర్ ఐ మెంబర్స్ , వార్డ్ సభ్యులు అందరు పాల్గొనేలా కార్యక్రమం నిర్వహించాలన్నారు.



తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను, ముర్రు పాల యొక్క ప్రాముఖ్యతను గురించి ఈ సంవత్సరం ఎక్కువ అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచాలని సూచించారు. ఇచ్చిన ప్రణాళిక ప్రకారం సామజిక వేడుకలు, ఆసుపత్రుల సందర్శన, గృహ సందర్శనలు, ఎస్ హెచ్ జి మీటింగ్స్, నిర్వహించబడతాయిని దీనిలో భాగంగా 7 నెలల నుండి 2 ఏండ్ల పిల్లలకి , బాలామృతం, బాలామృతం ప్లస్‌పై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రపంచ తల్లి పాలవారోత్సవాల పోస్టర్‌ని కలెక్టర్ విడుదల చేశారు .ఈ కార్యక్రమంలోజిల్లా వైద్యాధికారిణి గాయత్రీ, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, జిల్లా శిశు సంక్షేమాధికారి లలిత కుమారి, డీఈఓ వెంకట్వేర్లు, సీడీపీఓలుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి
- గంజాయి డ్రగ్స్ రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కావాలి
- డీవైఎఫ్ఐ స్టిక్కర్ ఆవిష్కరణలో ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని.. గంజాయి డ్రగ్స్ రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి రహిత అవగాహన స్టిక్కర్స్‌ను ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ చేతుల మీదగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. సకల అనర్థాలకు, అరాచకాలకు, హత్యలకు ప్రేరణగా నిలిచే గంజాయి డ్రగ్స్ వాడకం వంటి మత్తు వ్యసనాలను దూరం చేయకుండా సమాజం బాగుపడద న్నారు. గంజాయి, డ్రగ్స్ మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయమన్నారు. బడిపిల్లల నుంచి వర్సిటీ స్టూడెంట్స్ దాకా.. రోజుకూలీ నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు, ముఖ్యంగా సినీ ప్రముఖలు, వ్యాపారవేత్తలు ఈ మత్తు మహమ్మారికి బానిసలౌ తున్నారన్నారు. అక్రమ రవాణాను అడ్డుకోవాలనీ ప్రజా-చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని.. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరుసాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమి వేయడం సాధ్యమవుతుందన్నారు. అవగాహన గోడ స్టిక్కర్స్ ముద్రించి డీవైఎఫ్ఐ బాధ్యత తీసుకోవటం అభినందనీయమన్నారు. మత్తులేని సమాజాన్ని నిర్మించే ఈ కృషిలో డీవైఎఫ్ఐ మంచి పాత్ర పోషించాలని.. అందులో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం, సీఐటీయూ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, డీవైఎఫ్ఐ నాయకులు బుచ్చయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు



నవతెలంగాణ-జహీరాబాద్

రోడ్లపై చెత్త వేస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. వ్యాపారవేత్తల సౌకర్యార్థం ప్రతిరోజు సాయంత్రం మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్లను వారి దుకాణం ముందుకు తీసుకువెళ్లి చెత్తను సేకరిస్తున్నప్పటికీ.. పలువురు వ్యాపారవేత్తలు రోడ్లపై చెత్త వేసి ఇబ్బందులకు గురి చేయడం మంచి పరిణామం కాదన్నారు. పట్టణంలోని జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణ సముదాయాలను బుధవారం ఆయన పరిశీలించారు. తమ సిబ్బంది ట్రాక్టర్ తీసుకుని చెత్త సేకరిస్తున్నప్పటికీ వారికి చెత్త వేయకుండా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల్లో చెత్తను నింపి మురుగునీరు వెళ్లే కాలువల్లో వేయడంతో కాలువలు జామై రోడ్లన్నీ మురికిమయంగా మారుతున్నా యన్నారు. సీసీ కెమెరాలను పరిశీలించి చెత్తను మురుగునీటి కాలువల వేస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సంధ్యారాణి, రవీందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు



నవతెలంగాణ-సంగారెడ్డి

అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి అనారు. బుధవారం ఉదయం 5 గంటలకే సీఐటీయూ జిల్లా కార్యాలయానికి వచ్చి యాదగిరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయ కుండా కార్మిక సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మార్పు అంటే ఇదేనా అని దుయ్యబట్టారు. అరెస్టులతో ఉద్యమాన్ని అణచి వేయాలని చూస్తున్న ఈ ప్రభుత్వంపై మరో పోరాటం చేస్తామన్నారు. అరెస్టుల నిర్బంధలతో ఉద్యమాన్ని ఆపలేరని.. ఈ విషయాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలని హితవుపలికారు. కేసీఆర్ పదేండ్ల పరిపాలన నిర్బంధా లతోనే సాగిందని.. అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కూడా తగిన గుణపాఠం చెప్తారన్నారు.

రైతులు నష్టపోకుండా కాలువ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కల్హేర్

రోడ్డు ధ్వంసమై వర్షపు నీరు రైతుల పొలాల్లోకి వెళుతుండడంతో పంటలు దెబ్బతింటున్నాయని.. అలా కాకుండా వర్షపు నీరు వెళ్లడానికి ఓ కాలువను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. సిర్గాపూర్ మండలంలోని జమ్లానాయక్ తాండవద్ద రోడ్డు ధ్వంసమై వర్షపు నీరు పొలాల్లోకి వెళ్తున్న ప్రాంతాన్ని బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షం పడినప్పుడు నీళ్లు నిలిచి రోడ్డు ధ్వంసమవుతున్నదని.. తద్వారా ఈ వర్షపు నీరు పక్కనే ఉన్న రైతుల పొలాల్లోకి వెళ్తున్నదన్నారు. దాంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారన్నారు. రోడ్డు వేసే కాంట్రాక్టర్ రైతులు భూములు నష్టపోకుండా రోడ్డు పక్కన నుంచి కాలువ ఏర్పాటు చేసి వర్షపు నీళ్లు రోడ్డు మీదకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సైతం స్పందించి.. కాలువ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, తాండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని.. ఎస్సీ హాస్టల్స్ సంక్షేమానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో కృషి చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్‌లో బుధవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టళ్ల పట్ల చిన్న చూపు తగదని.. అక్కడ నెలకొన్న ప్రతీ సమస్యలను పరిష్కరించాలన్నారు. హాస్టల్‌లోని గ్రీజర్, డ్రింకింగ్ వాటర్ మిషన్ పనిచేయడం లేదన్నారు. వెంటనే వాటిని బాగు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్‌ఛార్జీలు పెంచకపోవటంతో విద్యార్థులు అర్థాకలితో ఉంటున్నారన్నారు. వెంటనే మెస్ ఛార్జీలు పెంచాలని.. ప్యాకెట్ మని వేయి రూపాయలు ఇవ్వాలన్నారు.పోటీ పరీక్షలకు సమయాత్తం కావడానికి విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, జిల్లా కమిటీ సభ్యులు నరేష్, రాజు ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.



గుంతలు రోడ్డుకు మరమ్మతులు చేయింయిన నరసింహారెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్

అల్గోల్ బైపాస్ రోడ్డుపై నెలకొన్న గుంతలతో ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతుండడంతో.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి దాతలో సాయంతో ఆ రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైపాస్ రోడ్డుపై కల్వర్టు నిర్మిస్తున్న నేపథ్యంలో బిల్లులు రాలేదన్న సాకుతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడన్నారు. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో దాతల సహాయంతో కంకర, డస్ట్ మరియు మొరం తెప్పించి తాత్కాలిక మరమ్మత్తులు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ అక్బర్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ జి.మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ జమీలుద్దీన్, బర్కాత్ ఆలీ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



అమ్మాయిలను వేధిస్తున్న కరాటే మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పనిచేస్తున్న కరాటే మాస్టర్ అమ్మాయిలను వేధిస్తున్నాడని.. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. ముత్తంగి జెడ్పీహెచ్ఎస్‌లో విధులు నిర్వహిస్తున్న కరాటే మాస్టర్.. అమ్మాంయిలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు. అర్ధరాత్రి పూట ఎనిమిది, తొమ్మిది గంటలకు ఒంటరిగా రావాలని అమ్మాయిలను మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. కాబట్టి డీఈఓ వెంటనే స్పందించి సదరు కరాటే మాస్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. సమస్యను పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ,అర్జున్ ,కార్తీక్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం..

నవతెలంగాణ-హత్నూర

విధి నిర్వహణలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు బదిలీలు సహజమని సిరిపురం మాజీ సర్పంచ్ నరేందర్ అన్నారు. సిరిపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న రాజు బదిలీపై వెళ్తుండడంతో బుధవారం శాలువా కప్పి సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని.. వారు చేసిన సేవలు గుర్తింపునిస్తాయన్నారు. 13 ఏండ్లుగాగా సిరిపురం చుట్టుపక్కల గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించిన ఫార్మసిస్ట్ రాజు బదిలీ బాధాకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు ప్రజలకు అందించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని ప్రతీ గ్రామంలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో ఎప్పటికప్పుడు పోలీస్‌ల పర్యవేక్షణ జరుగుతుందన్నారు. దొంగతనాలు, అసంఘిక కార్యకలాపాలు, ఇతర నేరాలను నిరోధించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. కాబట్టి ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలన్నారు.



నవతెలంగాణ
మనుగడ తెలుగు దినపత్రిక
3
మెదక్
గురువారం | 01 ఆగస్టు 2024 | www.navatelangana.com

వరి పంట పొలాల పరిశీలన..

- వ్యవసాయ అధికారి



నవతెలంగాణ- పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొత్తపేట శివాయపల్లి గ్రామాలలో వివిధ రైతుల వరి, పత్తి పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారి యాదగిరి పరిశీలించారు. మండలంలో ఇప్పటివరకు 8750 ఎకరాలు వరి పంట, 3650 ఎకరాలలో పత్తి పంట రైతులు సాగు చేస్తున్నారన్నారు. రైతులకు పంటల సాగు పై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మమత రైతులు కిష్టయ్య, ఆగమయ్య నారాయణ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇమాంపూర్ నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో శేషాద్రి



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామంలో ఉన్న నర్సరీని ఎంపీడీవో శేషాద్రి పరిశీలించారు. సోమవారం రోజున ఇమాంపూర్ ఎంపీడీవో శేషాద్రి ఇమాంపూర్ గ్రామాన్ని సందర్శించి నర్సరీని పరిశీలించి, వైకుంఠధామం సేగ్రేషన్ షెడ్ లను పరిశీలించారు. అనంతరం నర్సరీలో మొక్కలు పెంచే విధానాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామంలో నీటి సమస్య ఉండరాదని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రభావం లేకుండా ప్రజలకు పలు సూచనలు చేయాలని, వారికి సరి అయిన అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సతీష్, పంచాయతీ కార్యదర్శి లావణ్య లు ఉన్నారు.

చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

గ్రామాలలో ప్రజలు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పెద్ద శంకరంపేట తహసీల్దార్ గ్రేసీ బాయ్, ఎస్ఐ శంకర్‌లు అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామంలో నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. పలువురు గ్రామస్తులను అడిగి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఎస్ఐ శంకర్ ఆర్ఐ శరణప్ప, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- ఆర్డీవో రమాదేవి



నవతెలంగాణ-చిన్నచికంపేట

పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో రమాదేవి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు సకాలంలో అందించాలని తెలియజేశారు. ధరణి స్లాట్ బుకింగ్‌లో ఏమైనా సమస్యలు పెండింగ్లో ఉంటే పరిష్కరించాలని సూచించారు. కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్ధిదారుల ఎంపికపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ మన్నన్, డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ గౌడ్, రెవిన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు లక్షన్నర రుణమాఫీ



- మండల వ్యవసాయ అధికారి

నవతెలంగాణ - చేగుంట

చేగుంట మండలంలోని 28 గ్రామాల రైతులకు1,109 మంది రైతులకు లక్షనర రుణమాఫీ వచ్చిందని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు గాను మొదటి విడత రుణమాఫీ 2,801 రైతులకు లక్ష లోపు రుణమాఫీ వర్తించిందని, అలాగే లక్షన్నర 1,109 మంది రైతులకు వర్తించిందని తెలిపారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



నవతెలంగాణ-చిన్న శంకంపేట

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రకాల కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలియజేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్, పోలీస్ సిబ్బందికి సూచించారు.

గురుకుల కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ-మెదక్‌టౌన్, హవేలి ఘనాపూర్

మెదక్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో ఎస్టీ కేటగిరీ ఖాళీల భర్తీ కోసం ఆగస్టు1వ తేదీన బుధవారం స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.వసుంధర ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 13, బైపీసీ 3 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 2024 పదో తరగతి పాస్ అయినవారు బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తిగల విద్యార్థులు టీసీ, బోనాఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు.

ట్రైబల్ సంక్షేమ గురుకుల కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ - హవేలి ఘనాపూర్

మెదక్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో ఎస్టీ కేటగిరీ ఖాళీల భర్తీ కోసం ఆగస్టు 1వ తేదీన గురువారం స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి. వసుంధర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 13, బైపీసీ 3 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 2024 పదో తరగతి పాస్ అయినవారు బాలికలు అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తిగల విద్యార్థులు టీసీ, బోనాఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు.

ముదిరాజులను బీసీ 'ఏ'లో చేర్చాలి



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

ముదిరాజును బీసీ "డి" నుంచి బీసీ "ఏ" లో చేర్చాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ముదిరాజు మహాసభ ఆధ్వర్యంలో బుధవారం చిన్నశంకరంపేట తహసిల్దార్ అబ్దుల్ మన్నన్‌కు గతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల కన్వీనర్, బాపని రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా బీసీ డీ నుంచి బీసీఏ లో చేర్చాలని బీసీ కమిషన్‌కు ఆదేశాలు ఇచ్చారని, ఆదేశాలను అమలు చేయాలని పేర్కొన్నారు. మత్స్య సంపదపై పూర్తి అధికార హక్కులను ముదిరాజులకు కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్యశాఖ అభివృద్ధి బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా ముదిరాజులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి అయ్యోరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి గిరుకల యాదగిరి, మేడిపెంటయ్య, మండల గౌరవ అధ్యక్షులు వేమ వెంకటేశం, ఎలబోయిన బాబు, మండల సలహా దారులు తుపాకుల స్వామి, ముంద్రాతి ఆంజనేయులు, బి భూషణం, బి దుర్గయ్య బాబు, టి బాలయ్య తదితరులు ముదిరాజ్ లు పాల్గొన్నారు.

మెదక్ ఎస్పీని కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌ని బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేశారు. అనంతరం జిల్లా గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయపాల్ రెడ్డి, సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంకన్న గారి సాయికుమార్ గౌడ్, పాల్గొన్నారు.

కార్మిక, కర్షక, ప్రజా సమస్యపై పోరాడే పత్రిక 'నవతెలంగాణ'



నవతెలంగాణ-చేగుంట

కార్మిక, కర్షక, ప్రజాల పక్షాన నిలిచిన ఏకైక దిన పత్రిక నవతెలంగాణ అని జైత్రం తండా పంచాయతీ కార్యదర్శి ఎస్.ఏల్లం అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో బుధవారం విలేకరుతో మాట్లాడాతు నవతెలంగాణ ఏ రాజకీయ పార్టీలకు అనుగుణంగా ఉండకుండా నిరంతరం ప్రజలు పడే కష్టాలను, రైతులు, శ్రామిక వర్గానికి వారి సమస్యలపై నిరంతరం శ్రమించి, సమస్యను, ప్రచురించిందని, ఎనిమిది ఏళ్ళు పూర్తి చేసుకుని తొమ్మిదవ వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ దినపత్రికకు, పనిచేస్తున్న సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఇలాగే మరెన్నో వసంతాలు జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి మోక్షమెప్పుడు...??







నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి మోక్షమెప్పుడో తూప్రాన్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటులో జాప్యం ఎందుకు తూప్రాన్ మండలానికి మార్కెట్ కమిటీ పాలకవర్గం మంజూరై దాదాపుగా ఏడు ఏళ్ల గడుస్తున్న ఇప్పటి వరకు మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. ఇంతకుముందు 2017 కంటే ముందు తూప్రాన్ మండలానికి మార్కెట్ కమిటీ అనేది లేదు. ఉమ్మడి తూప్రాన్ మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ పరిధిలోకి వచ్చేది. తూప్రాన్ మండలానికి వంటి మామిడి వ్యవసాయ మార్కెట్ కేంద్రానికి దూరం ఎక్కువగా ఉండడంతో తూప్రాన్ మండల వ్యవసాయ రైతుల కోరిక మేరకు గత ప్రభుత్వం 2017 డిసెంబర్‌లో నూతన మార్కెట్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయిలో ఉమ్మడి తూప్రాన్ మండలానికి నూతన వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తూ 30 ఏప్రిల్, 2018 రోజున జీవో ఎంఎస్ నెంబర్, మెమో నంబర్ 2599/మార్కెటింగ్ 1/2018 జీవోను గత ప్రభుత్వం విడుదల చేసింది. తదనంతరం తూప్రాన్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం పూర్తిస్థాయిలో ఏర్పాటు కావడం జరిగింది. నూతన తూప్రాన్ వ్యవసాయం మార్కెట్ కమిటీకి ఇప్పటి వరకు గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం అయినా పాలకవర్గాన్ని నియమించలేదు. తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఇన్చార్జి సెక్రెటరీ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో పరిపాలన కొనసాగుతుంది. ఉమ్మడి తూప్రాన్ మండలంలోని తూప్రాన్ మున్సిపాలిటీ, తూప్రాన్, మనోహరబాద్ మండలాలు మార్కెట్ కమిటీ పరిధిలోకి రానున్నాయి.

పాలకవర్గం ఏర్పాటులో జాప్యానికి కారణం రాజకీయమా పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఉన్నట్టా.....లేనట్టా

నూతనంగా ఏర్పాటు అయినా తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలకవర్గం లేకపోవడం దురదృష్టకరం. దీనికి బలమైన కారణం రాజకీయమేనా అని సందేహం వ్యక్తం అవుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో 2017 నుంచి 23 డిసెంబర్ వరకు ఎలాంటి పాలకవర్గాన్ని నియమించలేదు. దీనికి కారణం బీఆర్ఎస్ పార్టీలో చైర్మెన్ పదవికి పోటీ ఎక్కువగా ఉండడమే కారణమని తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీలో చైర్మెన్ పదవి కోసం ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఎవరికి చైర్మెన్ పీఠాన్ని ఎక్కించాలో, చైర్మెన్ పీఠం దక్కని వారికి ఎలా సర్ది చెప్పాలో అర్థం కాని పరిస్థితిలో పాలకవర్గ ఏర్పాట్లు జాప్యం జరిగిందని తెలుస్తుంది. గత ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి, కేసీఆర్ స్థానిక గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండి తూప్రాన్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపలేదని చైర్మెన్ పీఠాన్ని ఆశించిన ఆశావాహులు ఆవేదన వ్యక్తం చేశారు. తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి డిసెంబర్ 2023 వరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సుమారు 7 ఏళ్లుగా మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించకపోవడం వల్ల చైర్మెన్ పీఠాన్ని ఆశించిన బీఆర్ఎస్ నాయకులకు నిరాశే మిగిలింది. మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటులో భాగంగా చైర్మెన్ పీఠం కోసం పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో పాటు, బలమైన రాజకీయ ఒత్తిల్లే ప్రధాన కారణమని తెలుస్తుంది.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరునా

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనైనా గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ నూతన పాలకవర్గం కొలువుదీరుతుందని, కాంగ్రెస్ పార్టీ తూప్రాన్ మండల నాయకులు ఆశిస్తున్నారు. తూప్రాన్‌లో నూతన పాలకవర్గం ఏర్పడుతుందని కాంగ్రెస్ పార్టీలో చైర్మెన్ పీఠం కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. చైర్మెన్ పీఠాన్ని పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఆశిస్తున్నట్లుగా సమాచారం.

గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తూంకుంట నర్సారెడ్డి ఆశీస్సులు ఎవరికో

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆశీస్సులు పొందిన వారే చైర్మెన్ పీఠాన్ని దక్కించుకోనున్నారు. నర్సారెడ్డి అనుగ్రహం కోసం తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రయత్నాలు ఎక్కువైనట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా, పార్టీ కోసం నియమ, నిబంధనలు పాటించి, పార్టీ విలువలకు తగ్గట్లుగా పనిచేసిన కార్యకర్తలకే చైర్మెన్ పీఠాన్ని అప్పగించనున్నట్లు సమాచారం. రైతుల కోసం కృషి చేసే నాయకులకు ప్రాధాన్యత ఉండును. ఏది ఏమైనా నర్సారెడ్డి ఆశీస్సులు పొందిన వారే చైర్మెన్‌గా పీఠం ఎక్కనున్నారు.

తూప్రాన్ మార్కెట్ కమిటీలో ఉద్యోగుల వివరాలు

నూతన తూప్రాన్ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇన్చార్జి సెక్రెటరీ పరిపాలన కొనసాగుతుంది. మొదటగా ఎన్.శ్రీనివాస్ ఇన్చార్జి సెక్రెటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. బదిలీపై వెళ్లిన తదనంతరం రాములు నాయక్ మార్కెట్ కమిటీ ఇన్చార్జ్ సెక్రెటరీగా బదిలీపై వచ్చారు. మళ్లీ రాములు నాయక్ బదిలీపై వెళ్లడంతో జాన్ వెస్లీ ఇన్చార్జ్ సెక్రెటరీగా నవంబర్ 2022లో బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతానికి జాన్ వెస్లీ గజ్వేల్‌తో పాటు తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్చార్జి సెక్రెటరీగా కొనసాగుతున్నారు. ఇద్దరూ సెక్యూరిటీ గార్డులు, ఇద్దరూ దినసరి ఉద్యోగులుగా మార్కెట్ కమిటీలో విధులు నిర్వర్తిస్తున్నారు.

మార్కెట్ కమిటీ కార్యాలయం

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద ఉన్న మార్కెట్ కమిటీ యార్డులో మార్కెట్ కమిటీ కార్యాలయం ఉన్నది. మార్కెట్ యార్డులో నాబార్డు ద్వారా రూ.3 కోట్ల నిధులతో నిర్మించిన 10 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన 2 గోదాములున్నాయి. వీటితో పాటు 1 ఫ్లాట్ ఫాం,1 షెడ్, 18 ఎకరాల సువిశాలమైన విస్తీర్ణం కలిగి ఉంది. రైతులకు అవసరమైన జెల్లి మిషన్లు 14, టార్పాలిన్లు 200 వరకు అందుబాటులో ఉన్నాయి.

రిజర్వేషన్ జనరల్ మహిళ



తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ మహిళకు కేటాయించడం చేశారు. వైస్ చైర్మెన్‌కు ఎలాంటి రిజర్వేషన్ అవసరంలేదు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చైర్మెన్, వైస్ చైర్మెన్,18 మంది డైరెక్టర్లు ఉండబడును. డైరెక్టర్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనరల్ క్యాటగిరిల నుంచి అర్హత కలిగిన వారిని మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఉంటారు. డైరెక్టర్లలో ఒక మహిళ తప్పనిసరిగా ఉండవలెను. స్థానిక మున్సిపల్ చైర్మెన్ కు కూడా మార్కెట్ కమిటీలో స్థానం ఉంటుంది. మండల పరిధిలోని మార్కెట్ కమిటీ లైసెన్సుడ్ ఓనర్లు ఇద్దరూ, రైస్ మిల్ యాజమాన్యం నుంచి ఒకరు కమిటీలో సభ్యులుగా ఉండబడును. వ్యవసాయ భూమి తన పేరిట పట్టా అయి ఉన్న వ్యక్తులకు మాత్రమే మార్కెట్ కమిటీలో సభ్యులుగా అవకాశం ఉండును.

రైతులకు అందుబాటులో వ్యవసాయ మార్కెట్ కమిటీ సేవలు

ప్రస్తుతానికి తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో రూ.కోటి జమ ఉన్నట్లుగా ఇన్చార్జి సెక్రెటరీ జాన్ వెస్లీ తెలిపారు. మార్కెట్ కమిటీ చుట్టూ ప్రహరీ గోడ సగం పెండింగ్‌లో ఉన్నదన్నారు. మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలన్నారు. షెడ్లు వరకు సీసీ రోడ్డు వేయాలన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలోని సొసైటీ, ఐకేపీ సంస్థల ద్వారా మండలంలో ధాన్యం కొనుగోలు చేశారు. ధాన్యం సేకరించడానికి అవసరమైన సదుపాయాలు కల్పించడం, గోనే సంచుల సరఫరా, జెల్లి మిషన్లు, టార్పాలిన్లు, ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్ మొదలగు సదుపాయాలు రైతులకు కల్పించారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న, కందులు కొనుగోలు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గ్రేడ్1, గ్రేడ్ 2 ధరలకు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలును పీఏసీఎస్‌లకు అలాట్ చేశామన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పడితే, మరిన్ని నిధులు తీసుకువచ్చి, తూప్రాన్ వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయవచ్చని మార్కెట్ కమిటీ ఇంచార్జి సెక్రటరీ జాన్ వెస్లీ అభిప్రాయం వ్యక్తం చేశారు.

టీచర్ల సమావేశానికి ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రమోషన్లు పొంది టీచర్‌ల సమావేశం ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులకు ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు రెండవ తేదీన మధ్యాహ్నం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారని, జిల్లాలో ప్రమోషన్లు పొందిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసే సమావేశానికి హాజరవడం కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో పాఠశాల విద్య శాఖలో 640 మంది, సోషల్ వెల్ఫేర్‌లో 13 మంది, ట్రైబల్ వెల్ఫేర్‌లో 43 మంది, మైనార్టీ వెల్ఫేర్‌లో 03, బీసీ వెల్ఫేర్‌లో 33 మంది, మొత్తం 732 మందికి టీచర్లకు ప్రమోషన్స్ వచ్చాయన్నారు. జిల్లాలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని, వారికి రూట్ మ్యాప్ ఇవ్వాలని, హైదరాబాద్‌కు తరలి వెళ్లే ఉపాధ్యాయులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన పాయింట్ల వద్ద ఉదయం 8:30 వరకు ఉండాలని, 9 గంటల నుంచి బస్సులు బయలుదేరాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఆర్టీసీ అధికారులు, గురుకుల పాఠశాల సొసైటీ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఎండు గంజాయి కలిగి ఉన్న వ్యక్తి పట్టివేత

- ఎస్ఐ





నవతెలంగాణ - నార్సింగి

గంజాయి తరలిస్తున్న వ్యక్తిని నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కేసు వివరాలను తెలుపుతూ మంగళవారం సాయంత్రం ఒక వ్యక్తి ద్విచక్ర వాహనం పై గంజాయితో వస్తున్నాడన్న నమ్మదగిన సమాచారము మేరకు జాతీయ రహదారి 44 పై తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో టీఎస్ 01 ఈజే 1037 నంబరు గల హీరో మాస్ట్రో ద్విచక్ర వాహనంను ఆపగా వాహనం యొక్క డిక్కీలో 46 గ్రాముల ఎండు గంజాయి దొరికిందన్నారు. ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అతనిని విచారించగా తన పేరు షేక్ కలీం(31) వృత్తి మేస్త్రి, ఆదిలాబాద్ జిల్లా, మావల మండలం, గ్రామం సుభాష్ నగర్ అని , తను నిర్మల్ నుంచి వస్తున్నానని తెలిపాడని అన్నారు. అతని వద్ద నుంచి ఒక కీప్యాడ్ మొబైల్ ఫోన్, ద్విచక్ర వాహనంను స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసి రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్‌కు సమాచారం ఇచ్చారన్నారు. రామాయంపేట సీఐ గంజాయితో పట్టు బడిన షేక్ కలీమ్‌ను అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు పంపారని వివరించారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్, స్టేషన్ సిబ్బందిని, సీఐ వెంకట రాజు గౌడ్ అభినందించారు.

దేవులపల్లిలో నలుగురికి డెంగ్యూ

- గ్రామాన్ని సందర్శించిన డీఎంహెచ్వో శ్రీరామ్



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండలం దేవులపల్లిలో నలుగురికి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయింది. మంగళవారం సాయంత్రం గ్రామానికి చెందిన జింక దుర్గాప్రసాద్, వేల్పుగొండ నర్సింలు, చాకలి వికాస్‌లకు గత పది రోజులుగా జ్వరం వాంతులతో ఇబ్బందులు పడగా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షల నిమిత్తం డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు బాధితులు తెలిపారు. వీరంతా బాధితులు హైదరాబాదులోని మల్లారెడ్డి, మెదక్ పల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే గ్రామానికి చెందిన చాకలి మహేష్ డెంగ్యూ రావడంతో వారం రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. గ్రామంలో పారిశుధ్య లోపం, రోడ్లపై నీటి నిల్వలు ఉండడంతో దోమలు ఎక్కువ రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. మంగళవారం పీహెచ్సి డాక్టర్ ప్రవీణ్ వైద్య సిబ్బందితో వెళ్లి పలు ఇళ్లలో రక్త నమూనాలు సేకరించారు. ఈ విషయమై డాక్టర్ ప్రవీణ్ వివరణ కోరగా ఒకరికి డెంగ్యూ నిర్ధారణ అయిందని తెలుసుకుని గ్రామానికి వెళ్లి వారి ఇండ్లలో ఉన్న వారి రక్త నమూనాలు సేకరించామని ఇంకా రిపోర్టు రాలేదన్నారు. విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా డీఎంహెచ్వో శ్రీరామ్ గ్రామానికి వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటి నిలువ లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టి శానిటేషన్ చేయాలని అధికారులకు ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- పోతిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్



నవతెలంగాణ- కొల్చారం

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో పరిశుభ్రత కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంతల్లో మురికి నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్‌ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అందుకోసం ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. అలాగే ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు చేయాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజలు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఇంచార్జి ఎంపీడీవో కృష్ణవేణి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శి లేక పడకేసిన పారిశుద్ధ్యం

- తక్షణమే కార్యదర్శిని నియమించాలని గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-కొల్చారం

గత కొన్ని రోజులుగా తుక్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి లేక పారిశుధ్యం ఎక్కడికి అక్కడ పడకేసింది. దీంతో గ్రామస్తులు బుధవారం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఇక్కడి నుంచి వేరే చోటికి బదిలీ కావడం పట్ల పారిశుధ్య పనుల నిర్వహణపై పర్యవేక్షణ కొరబడిందని తెలిపారు. దీంతో గ్రామంలో దుర్వాసన విరజల్లుతోందని ప్రజలకు సీజనల్ వ్యాదులు, ప్రబలే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ ద్వారా నూతన పంచాయతీ కార్యదర్శిని తక్షణమే నియమించాలని ఆదేశాలు జారి చేసినట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులు వర్షం వ్యక్తం చేస్తూ జాయింట్ కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మకమిటి డైరెక్టర్ ఆంజనేయులు, సతీష్ కుమార్, దత్తు రావు, రవీందర్, యాదగిరి, దుర్గేష్ తదితరులు ఉన్నారు.

ఆధార్ కార్డుతో యూరియా, ఇతర ఎరువులు సరఫరా

- మండలంలో ఎరువుల దుకాణాలు తనిఖీలు



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

రైతులకు ఆధార్ కార్డుతో యూరియా, ఇతర ఎరువులు సరఫరా అనుసంధానం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు అన్నారు. బుధవారం కేంద్రంలోని రైతు ఆగ్రో సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు మాట్లాడుతూ ఈ పోస్ మిషన్‌తో ఉన్న స్టాక్ వివరాలు అప్డేట్ చేసి ఉండాలని సూచించారు. రైతు రుణమాఫీలో రైతులకు సందేహాలు ఉంటే గ్రీవెన్స్ సెల్‌లో వ్యవసాయ అధికారులకు అందజేయాలని సూచించారు. అనంతరం మండలంలోని ఫరీద్ పూర్, నాగపూర్, సర్దన, తొగుట గ్రామాలలో ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. మండలంలో రైతులకు రుణమాఫీ పై సందేహాలు, సూచనలు కావాలంటే మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి



నవతెలంగాణ - తూప్రాన్

అయ్యప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు. తూప్రాన్ అయ్యప్ప స్వామి గుడిలో సుబ్రహ్మణ్యస్వామి పూజ కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, నాగులపల్లి వెంకటరెడ్డి,ఉమర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పూగుత్తులను తొలగించండి

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసిన రైతుల అయిల్ పామ్ పంటలలో గుత్తులు వేసే దశలో ఉన్నాయని , ఆయిల్ పామ్ తోటలలో పూల గుత్తులను (అబీలేషన్) తీయుట పై మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్‌లు బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుంచి 18 నెలల్లో పూతకు వస్తాయని, ఒకే మొక్కపై ఆడ, మగ పుష్పాలు పూస్తాయన్నారు. తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే, తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలని , ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు. రైతులు నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు, తదితరులున్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నవతెలంగాణ-మర్కుక్



సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన దానమైన ముత్తమ్మ రూ.19 వేలు, కుమ్మరి బాలకృష్ణలకు రూ.12వేల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ నేతృత్వంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మ నర్సింలు, క్రాంతి కుమార్, రాజయ్య, కిషన్ లక్ష్మణ్, నాగరాజు, పర్శరాములు, స్వామి, తదితరులున్నారు.

ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



తెలంగాణ ఉద్యమంలో ఉద్యమమే ఊపిరిగా ఉద్యమించి ఆడి పాడిన ఉద్యమ కళాకారులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు న్యాయం చేయాలని హుస్నాబాద్ కళాకారులు కోరారు. బుధవారం హుస్నాబాద్‌లో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం 550 మందిని మాత్రమే కళాకారుల గుర్తించి ఉపాధి కల్పిస్తూ సాంస్కృతిక శాఖలో ఉద్యోగాలు కల్పించిందన్నారు. నిరుద్యోగ ఉద్యమ కళాకారులు ఉపాధి అవకాశాలు లేక కళనే నమ్ముకున్న కళాకారులకు కన్నీళ్లే మిగిల్చిందన్నారు. గత బీ ఆర్ఎస్ ప్రభుత్వం ఎంత మొరపెట్టుకున్న మా గోడు వినిపించుకోలేదని, హైకోర్టు ఆదేశాల మేరకు సెకండ్ లిస్ట్ వేస్తున్నామంటూ ఇంటర్వ్యూ పెట్టి మళ్లీ వాళ్ళనే రిక్రూట్ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులమైన మాకు న్యాయం చేస్తూ ఉపాధి కల్పించాలాన్నారు. ఈ కార్యక్రమంలో, కొడముంజ రవీందర్, తాడూరి సురేష్, కనకం వేంకట్, గడిపె చిన్న, బోనగిరి శ్రీకాంత్, బోయినీ సుమన్, పొన్నాల అశోక్, పున్న సంపత్ పాల్గొన్నారు.

కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల ఆలోచన నవతెలంగాణ

- సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ తోడుపాటు

రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు, కర్షకులకు, ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, వారికి వెన్నంటూ ఉంటూ, వారి ఆలోచనలను, సమస్యలను ప్రభుత్వ దృష్టికి వార్తల రూపంలో తీసుకొస్తున్న పత్రిక నవ తెలంగాణ. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నవ సమాజ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషిస్తున్నది నవతెలంగాణ. గత ఎనిమిది ఏళ్లుగా అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా, ప్రజల పక్షమే వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి వార్తలు, కథనాల రూపంలో కృషి చేసిన పత్రిక. బుధవారం ఎనిమిది ఏళ్ల పూర్తిచేసుకుని తొమ్మిదవ వసంతంలోకి అడుగు పెడుతున్న నవ తెలంగాణకు శుభాకాంక్షలు.

సమస్యల పరిష్కారానికి తోడ్పాటు....

రాష్ట్రవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి మధ్య ఐక్యమత్యం చేకూర్చడానికి నవ తెలంగాణ కృషి చేసింది. ఏ రంగంలోనైనా కార్మికులకు సమస్యలు వస్తే వారి వద్దకు వాలిపోయి, వారి సమస్యలను తెలుసుకొని కథనాల రూపంలో ప్రచురించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసింది. కార్మికులకు రావాల్సిన సదుపాయాలు, హక్కుల కోసం వార్తలతో పోరాటం చేసింది.

కర్షకులకు అండగా...

దేశానికి వెన్నెముక అన్నదాత. అన్నదాతకు అండగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి వ్యతిరేకంగా, రైతులకు అనుకూలంగా లేని జీవోల పైన, చట్టాల పైన రైతులకు అవగాహన కల్పించి, చైతన్యము చేసే కర్షకులకు అండగా ఉన్న పత్రిక. ఢిల్లీలో రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో వారికి అండగా ఉండి, సిద్దిపేట జిల్లాలో రిజర్వాయర్స్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల బాధలను, ఆవేదనలను అక్షర రూపంలో ప్రతిబింబించిన పత్రిక. రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని, మార్కెట్ యార్డులలో సౌకర్యాలు కల్పించాలని, రైతులకు సబ్సిడీ పైన విత్తనాలు, ఎరువులు అందించాలని కోరుతూ కథనాలు రాసిన పత్రిక.

ఉద్యోగులకు వెన్ను దన్నుగా....

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు నవతెలంగాణ వెన్నుదన్నుగా ఉన్నది. ప్రభుత్వ ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, పార్ట్ టైం ఉద్యోగులు, ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు రావాల్సిన సదుపాయాలపై, పీఆర్సీ పై, కరువు భత్యంపై కథనాలను అందించిన పత్రిక. వారి సమస్యలను, వారికి రావలసిన బకాయిలను వారి మాటల్లోనే వార్తల రూపంలో ప్రచురించిన పత్రిక. ప్రజల కష్టసుఖాలలో అండగా ఉన్న నవ తెలంగాణకు వందనం.

- గరిపల్లి శ్రీనివాస్, సిద్దిపేట.

మున్సిపల్‌లో కుక్కల బెడద తగ్గిద్దాం..

- చైర్మెన్ రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముందుగా కుక్కల బెడద తగ్గిద్దామని మున్సిపల్ పాలకవర్గం బుధవారం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతూ రెండు అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల సభ్యులు ఆమోదించినట్లు తెలిపారు. వర్షాకాలం సందర్భంగా సిబ్బంది అధికారులు సిద్ధంగా ఉండాలని కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో వీధి కుక్కల బెడదను పూర్తిస్థాయిలో నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ గోల్కొండ నరసయ్య వైస్ చైర్మెన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

జూదం దారుల స్థావరం పై పోలీసుల దాడి

నవతెలంగాణ-కొండపాక



జూదం దారుల స్థావరంపై పోలీసులు దాడి చేసి న సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మారెడ్డిపల్లి శివారులో కొంతమంది జూదం ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కుకునూరుపల్లి పోలీసులతో కలిసి దాడి చేశారు. తిమ్మారెడ్డిపల్లికి చెందిన కోల స్వామి , లెంకల రవి, వడ్డీ మల్లేశం కొండపాకకు చెందిన మహేష్ జూదం ఆడుతుండగా రైడ్ చేసి వారి వద్ద నుంచి రూ. 20.5 వేలు, ఒక మొబైల్ ఫోన్ మూడు మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

వేయి పడకల ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట



వేయి పడకల ఆసుపత్రిలో అన్ని ముఖ్య విభాగాల వైద్య సేవలు అందించేందుకు వీలుగా అవసరమైన అన్ని వసతులతో సిద్ధం చేయాలని టీజీఎంఐడీసీ ఈ శ్రీనివాస్, డీఈ విశ్వప్రసాద్‌లను జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. బుధవారం సిద్దిపేట పట్టణం శివారులో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా టీజీఎంఐడీసీ ఇంజనీర్లు, సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో కలిసి ఆసుపత్రిలోని ఐదు ఫ్లోర్‌లను తిరిగి నిర్మించిన గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అధునాతన ఉచిత వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన ఈ వెయ్యి పడగల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, రెండు అంతస్తులను అత్యవసర సేవలకు ఉపయోగిస్తామన్నారు. ఆసుపత్రిలో మంజూరు అయినా వైద్యులు, వైద్య సిబ్బంది సంఖ్య ఎంత, ప్రస్తుతం ఎంతమంది పనిచేస్తున్నారు అని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది

- రైతే రాజన్న పేరు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- మాజీ సర్పంచ్ కిష్టయ్య

నవ తెలంగాణ - మిరుదొడ్డి



అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని అలవాల మాజీ సర్పంచ్ కిష్టయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి రైతుకు రుణం తీసుకున్న వారికి లక్ష నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసిందన్నారు. మండలం అల్వాల గ్రామంలో రెండో విడత రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేశారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్ రెండు లక్షల రుణమాఫీకి కట్టుబడి, మొదటి విడతగా రూ.లక్ష , రెండో విడతగా 1.50 లక్షల రుణాలను మాఫీ చేశారన్నారు. ఆగస్టు 15 లోపు మూడో విడతగా రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుట్ట రాజు, గుట్టల్, నరసయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందుతున్న పత్రిక నవ తెలంగాణ

నవతెలంగాణ-సిద్దిపేట జిల్లా



పత్రిక నిత్యం ప్రజల మన్ననలు పొందుతూ అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిత్యం దేశ సంపదను పెంచే ప్రజల బాగు కోసం, వారి హక్కుల కోసం నికరంగా నిలబడి వాస్తవాలను ప్రతిరోజు ప్రజలకు తెలియపరుస్తుంది. కార్మిక వర్గ దృక్పథం ఎన్ని ఒడిదుడుకులు, కష్టాలు, సమస్యలు ఎదురైన తన వైఖరి నుంచి ఏమాత్రం వైదొలగకుండా కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న పాలకులను ఎండగట్టే దానిలో ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా నిలిచి ఉన్న పత్రిక నవ తెలంగాణ. మా దృష్టిలో ప్రస్తుతం ఉన్న పత్రికలన్నింటినీ పరిశీలించినప్పుడు నవ తెలంగాణ దినపత్రిక నెంబర్ వన్‌గా నిలుస్తుంది. దేశ పరిస్థితులను ప్రస్తుతమున్న బడుగు, బలహీన, మధ్యతరగతి, శ్రమజీవుల స్థితిగతులను కళ్ళకు కట్టినట్టు వాస్తవాలను ప్రజలందరికీ తెలియపరిచే పత్రిక నవ తెలంగాణ. దేశ సంపదను దినదినం దోచుకుంటూ దేశాన్ని కార్పొరేటు శక్తులకు కట్టబెట్టే రాజకీయ నాయకుల గుట్టును విప్పే పత్రిక నవ తెలంగాణ. ఈ పత్రిక దినదినం ఇంకా అభివృద్ధి చెంది ప్రజలందరికి అందుబాటులోకి రావాలని ఇందుకు నా వంతు కృషి చేస్తానని తెలియపరుస్తూ నవ తెలంగాణ దినపత్రిక శ్రేయోభిలాషి. కొంగరి వెంకట మావో, సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి, సిద్దిపేట జిల్లా

రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు

నవతెలంగాణ-సిద్దిపేట



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేస్తా అని చెప్పి అమలు చేయలేదని, రైతులకు అండగా ఉండలేదని అన్నారు. కానీ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడానికి చర్యలు చేపట్టారని, మొదటి విడతలో లక్షలోపు రుణాలను మాఫీ చేశారని అన్నారు. రెండో దశలో లక్షన్నర లోపు రుణాలను మాఫీ చేశాడని అన్నారు. ఈనెల చివరిలోగా 2 లక్షల లోపు రుణాలన్నింటినీ మాఫీ చేస్తారని, ఇది రైతు ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అందులో రెండో ఆలోచన అక్కర్లేదని అన్నారు. మహిళలకు తీసుకువచ్చిన ఉచిత బస్సు ప్రయాణం వారికి ఎంతో మేలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేసే విధంగా పథకాలను రూపకల్పన చేసిందని అన్నారు. కార్పొరేషన్‌ల ద్వారా ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వాటిని ఏర్పాటు చేస్తున్నారని, త్వరలోనే వాటికి నిధులను విడుదల చేసి పేద ప్రజలను ఆదుకుంటారని అన్నారు. ప్రతిపక్షాలు పదవిపోయి ఆరోపణలు చేస్తున్నారు, తప్ప వాస్తవాన్ని గ్రహించడం లేదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మే అధికారాన్ని ఇచ్చారని, ప్రతిపక్షాలు దాన్ని గ్రహించాలన్నారు. మళ్లీ తిరిగి అధికారంలోకి తాము రావాలంటే ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న ఆలోచన తమకు ఉందని, ప్రతిపక్షాలు అది తెలుసుకోవాలన్నారు.

370 జీవో బాధితులకు త్వరలోనే పరిష్కారం

- ఎమ్మెల్సీ రగోత్తంరెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ అమలు, 317 జీవో బాధితుల సమస్యకు త్వరలోనే పరి ష్కారం లభించనుందని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ కూర రగోత్తంరెడ్డి చెప్పారు. పలు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న గెజిటెడ్ హెడ్మాస్టర్, ఉపాధ్యా య పోస్టులను త్వరలోనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే.శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రగోత్తంరెడ్డి ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి ఎంఈఓ జోగు ప్రభుదాస్, పీఆర్టీయూ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్, ఆకుల లక్ష్మణ్, జక్క సత్యనారాయణ, శంకర్ నాయక్, పలువురు పాల్గొన్నారు.

మున్సిపల్ భవనం ప్రారంభం ఖర్చులు తమకు సంబంధం లేవు

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ భవనం ప్రారంభోత్సవం ఖర్చు అవినీతి పై మున్సిపల్ కౌన్సిలర్లకి ఎలాంటి సంబంధం లేదని స్థానిక కౌన్సిల్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మున్సిపల్ వైస్ చైర్మెన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు బబ్బురి రజిత, గుంటుక శిరీష రాజు, చందన రవీందర్, అత్తిలి శ్రీనివాస్, లక్ష్మీ కిషన్ రెడ్డి, అల్వాల బాలేష్, వరలక్ష్మి కనకయ్య, విద్యా రాణి, కూరాకుల శ్రీనివాస్, మాట్లాడుతూ గతంలో మున్సిపల్ మీటింగ్లో ఖర్చుల బిల్లు ఆమోదానికి పెట్టినప్పుడు కొంతమంది కౌన్సిలర్ అందరం బైకాట్ చేసి ప్రెస్ మీట్ పెట్టి తెలియజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా మీడియాలోనూ, దినపత్రికలలోనూ సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారం జరిగిందని గుర్తు చేశారు. మున్సిపల్ భవనం ఖర్చులు అప్పటి కమిషనర్ , అధికారులు, మున్సిపల్ చైర్మెన్ కలిసి ముందుగానే నిధులను డ్రా చేశారు. ఈ విషయంపై కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మెన్‌ని అధికారులని ప్రశ్నించగా సరియైన సమాధానం రాలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై కొంతమంది కౌన్సిలర్లం కలిసి పై అధికారులకు ఆర్టీఐ కూడా దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. దానికి వారు సరైన ఆధారాలు ఇవ్వనందున మరల ఆర్టీఐ కమిషన్‌కి అపీల్ చేశామన్నారు. అక్కడి నుంచి కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని చెప్పారు. సమాచారం ఇచ్చి కాలయాపన చేస్తూ చేతులు దులుపుకున్నారు. గతంలో కౌన్సిలర్లం అందరం కలిసి అప్పటి కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ అప్పటి మంత్రి హరీష్ రావుకు చైర్మెన్ పై ఫిర్యాదు చేసిన వారిలో పట్టించుకోలేదన్నారు. మొదటి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా వారి చేతివాటం చూపే పనులకు నిధులు మంజూరు చేయటం పై కౌన్సిలర్లు పలుమార్లు హెచ్చరికలు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మెన్ పై అవిశ్వాసం విషయంలో పార్టీ అధిష్టానం సూచనలు సలహాలు పాటించి విరమించుకున్నామన్నారు. కాగా, నిరాధార ఆరోపణలు కౌన్సిలర్ల పై బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు విమర్శించే స్థాయి లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి కానీ అండర్ గ్రౌండ్ పనులవల్ల రోడ్లు అన్ని ధ్వంసం అయినట్ల చెప్పారు. దాదాపుగా రూ.7 కోట్ల నిధులను కేసీఆర్ మంజూరు చేయగా ప్రభుత్వం మార్పు వల్ల కాంగ్రెస్ వాళు _ ఈ నిధులను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం కేటాయించిన నిధులను తిరిగి విడుదల చేయగలరని కాంగ్రెస్ నాయకులను కోరుతున్నాం. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి పై చదువుల కోసం చేయూత

నవతెలంగాణ-మర్కుక్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్‌లో 2023 - 24 విద్యా ఏడాదిలో పదవ తరగతి పూర్తి చేసుకుని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి మెదక్ పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజనీరింగ్‌లో(మొదటి ఏడాది) సీటు పొంది, నిరుపేద విద్యార్థి కే . అంజలి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతన్న విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బుధవారం తమవంతుగా ఆ అమ్మాయికి రూ.8 వేల ఆర్థిక సాయం అందించి కాలేజీలో చేరడానికి సహాయం చేశారు. ఈ సందర్భంగా అమ్మాయి తల్లిదండ్రులు కర్రోల్ల బిక్షపతి ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ విద్యార్థి కే. అంజలికి శుభాకాంక్షలు తెలియజేసి తమవంతు అమ్మాయికి అండగా నిలిచి సహాయం చేస్తానని హామీనిచ్చారు. విద్యార్థి కే. అంజలి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఇంజనీరింగ్ పూర్తి చేసి పేద విద్యార్థులకు సహాయం చేస్తాన్నది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు. పూర్వ ఉపాధ్యాయులు జి.లావణ్య, ఎస్. భ్రమరాంబలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పి. భుజాత, సీహెచ్. నరహరి ప్రసాద్, సీహెచ్. రమేష్ , పి. పద్మా రెడ్డి, ఏ . నాగేశ్వరరావు ఆర్. శ్రీనివాసరావు, లయన్ ఎం రమణారావు, యు. గణేష్, ఎం. సిద్ధయ్య , ఫౌజియా, మాధవి , పి బుచ్చయ్య , మునీర్, శ్రీలత, సీఆర్పీ నాయక్ , తదితరులున్నారు.

ఎంపీడీవోగా భాస్కర శర్మ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- దుబ్బాక



దుబ్బాక నూతన ఎంపీడీవోగా వేలేటి భాస్కర శర్మ బుధవారం బాధ్యతల్ని స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ నుంచి దుబ్బాక కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయన్ని శాలువాతో సన్మానిస్తూ ఘన స్వాగతం పలికారు. ఇంతకుముందు ఎంపీడీవోగా పనిచేసిన రమాదేవి మెదక్ జిల్లా వెల్దుర్తి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీవో నరేందర్ రెడ్డి,సూపరింటెంట్ లు రమణ, శ్యామలాదేవి, బాసిత్ ఏపీవో శ్యామ్, పంచాయతీ కార్యదర్శులు వజ్ర, రఘురామకృష్ణ, శ్రీనివాస్ పలువురున్నారు.



'అవ్వా తాతకు ఉత్తరం రాద్దాం రండి' పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చేర్యాల

బాలసాహిత్య రజతోత్సవాలలో భాగంగా పత్తిపాక ఫౌండేషన్ గరిపెల్లి ట్రస్ట్ ద్వారా ఆగస్టు మొదటివారంలో నిర్వహించబడే బడి పిల్లల సృజనాత్మక రచనా శిల్పశాల, కేంద్ర సాహిత్య అకాడెమీ బాలసాహిత్య పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం పోస్టల్ కవర్‌ను విడుదల చేసిన సందర్భంగా "అవ్వాతాతలకు ఉత్తరం రాద్దాం రండి" పోస్టర్ ను బుధవారం మండలంలోని కడవేర్గు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బల్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 30 పాఠశాలల్లో కడవేర్గు పాఠశాల ఉండడం పిల్లల అదృష్టమని, మరచిపోతున్న ఉత్తరాల రచనను నేర్చుకుంటారని అన్నారు. విద్యార్థుల సృజనాత్మక రచనకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పాటు నందిస్తాయని శిల్పశాల రిసోర్స్ పర్సన్ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, చంద్రశేఖర్ రావు, కృష్ణమూర్తి, లింగాచారి, రామకృష్ణ, అరుణ, సాజిదాబేగం పాల్గొన్నారు.

" హలో మాల ఛలో ఢిల్లీ " చైతన్య దీక్షలు విజయవంతం చేయాలి

- ర్యాకం శ్రీరాములు

నవతెలంగాణ- రాయపోల్



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ పెంపుదల పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న హలో మాల ఛలో ఢిల్లీ చైతన్య దీక్షలు విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో హలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వర్గీకరణకు మద్దతు తెలుపుతూ వర్గీకరణ అనుకూలంగా ప్రకటించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, అన్నదమ్ములలాగా కలిసి ఉన్న దళితులను విడదీయడానికే వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, కులాలు వర్గాలుగా ప్రజలను విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. ఇలాంటి ప్రయత్నాలను బీజేపీ పార్టీ మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్ నాయకత్వంలో ఢిల్లీ పార్లమెంట్ వీధిలో ఆగస్టు 7,8,9 వ తేదీల్లో హలో మాల ఛలో డిల్లీ చైతన్య దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటితో పాటు దళితుల పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం, జనాభా దామాషా రిజర్వేషన్ పెంపొందించాలని పోరాటం చేశారన్నారు. ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ తో పాటు, జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరవుతారని తెలిపారు. కావున ఈ దీక్షలలో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా నుంచి మాలలు దళిత, బహుజన సంఘాలు మేధావులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, సిద్దిపేట జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మండల యాదగిరి, జంగపల్లి గ్రామ అధ్యక్షులు మిండే రమేష్, గాజులపల్లి ప్రేమ్ కుమార్, దొమ్మాట గ్రామ ఇంచార్జ్ బైండ్ల నరేష్, నక్క సురేష్, గొల్లపల్లి ప్రశాంత్, గొల్లపల్లి ప్రవీణ్, గొల్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఎల్‌ఓసీ అందజేత

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన కోట రాజు, కిడ్నీ సంబంధిత బాధితునికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్, బాధితుడికి రూ. 2 లక్షల 50 వేల ఎల్‌ఓసీని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన రాజు కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకొని, బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు. వెంటనే మంత్రి స్పందించి రూ. 2 లక్షల 50 వేల ఎల్‌వోసీ మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, నాగపురి కిరణ్ కుమార్‌లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చల శ్రీనివాస్, మద్దూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి వీరేందర్ గౌడ్, మద్దూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర బచ్చల శ్రీకాంత్, రేబర్తి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ఈరి రాజు, ప్రధాన కార్యదర్శి కరెడ్ల రఘునందన్, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు ఈరీ నరేష్, ఒగ్గు రవి, అందే సురేష్, లింగంపల్లి సుమన్, గ్రామ యూత్ సభ్యులు నీరటి రమేష్, అవధూత రవీందర్, బయ్యారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వీలర్ మెకానికులకు సర్టిఫికేట్ అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండలంలోని టూ వీలర్ మెకానిక్ బీఎస్ సిక్స్ బండ్ల రిపేరింగ్ ట్రైనింగ్‌లో నైపుణ్యం పొందిన మెకనిక్‌లకు క్యా స్టైల్ కంపెనీ బృందం సర్టిఫికేట్‌లను బుధవారం అందజేశారు. సర్టిఫికేట్ అందుకున్న వారిలో మర్కుక్ మండల ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ, కోశాధికారి శ్రీరాం నరేష్, దుబ్బాక సురేష్, బచ్చలి ఆనంద్, మెతుకు సిద్ధార్థ, వరిగంటి నరేష్ ,తదితరులున్నారు.

రైతు బాంధవుడు సీఎం రేవంత్

మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివ గౌడ్

నవతెలంగాణ-సంగుసూరు

రైతులకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతుల పాలిట వరంగా, రైతు బాంధవుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. రూ.లక్షన్నర పంట రుణ మాఫీని ప్రకటించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తపాలా జీవిత భీమా చెక్కు అందజేత



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం హబ్షిపూర్ గ్రామానికి చెందిన అబ్బుల చంద్రకళ ఇటీవల గుండె పోటుతో మృతి చెందింది. ఐతే ఆమె గ్రామీణ తపాలా జీవిత భీమా కలిగి ఉండడంతో రూ.2,07,700 ప్రమాద భీమా చెక్కును మెదక్ నార్త్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ వల్లంచెట్ల రాహుల్ ఆమె భర్త అబ్బుల యాదయ్య కు బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఒక మనిషి లేని లోటు ఆ కుటుంబానికి ఎవ్వరూ తీర్చలేనిది. అయితే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేది జీవిత భీమా ఒక్కటే, అందుకే భీమా చెయ్యండి ధీమాగా ఉండండి అని తెలిపారు. పోస్ట్ ఆఫీస్లో అందించేటువంటి తపాలా జీవిత భీమా, ప్రజలకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ను అందిస్తూ బీమా సౌకర్యాన్ని కల్పిస్తుందని ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింత శ్రవణ్ కుమార్, సబ్ పోస్ట్ మాస్టర్, నాయక్, పోస్ట్ మాస్టర్, హబ్షిపూర్ గ్రామ ప్రజలు, తపాలా కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంపు పట్టివేత



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన అక్రమ ఇసుక డంపును బుధవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్, హుస్నాబాద్ పోలీసులు పట్టుకున్నారు. పందిల్ల గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ అనుమతి ఎలాంటి బిల్లులు లేకుండా 40 టన్నుల ఇసుకను అక్రమంగా డంపు చేశారని చెప్పారు. నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

అక్రమ ఇసుక నిల్వపై టాస్క్ ఫోర్స్ దాడి

- నవతెలంగాణ కథనం ఎఫెక్ట్
- సుమారు 40 టన్నుల అక్రమ ఇసుక నిల్వ సీజ్



నవతెలంగాణ-బెజ్జంకి

'ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు' శీర్షికతో మంగళవారం నవతెలంగాణ దినపత్రిక కథనం ప్రచురించింది. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం మాటునా. మరోపక్క అక్రమ ఇసుక దందా నిర్వహిస్తున్నారని నవతెలంగాణ కథనానికి పోలీస్ శాఖ అధికారులు స్పందించి బుధవారం అక్రమ ఇసుక నిల్వ స్థావరంపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేశారు. సీపీ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం సుమారు 40 టన్నుల అక్రమ ఇసుక నిల్వను సీజ్ చేసినట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.

పోలీస్ అధికారులకు గ్రామస్తుల కృతజ్ఞతలు

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం మాటునా నిల్వ చేసిన అక్రమ ఇసుక నిల్వను సీజ్ చేసిన పోలీస్ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

దుబ్బాకలో టాస్క్ ఫోర్స్ అధికారుల విచారణ

- నవతెలంగాణ ఎఫెక్ట్
- లాటరీ, లక్కీ డ్రా పేరిట ఘరాన మోసం కథనం పై కదిలిన యంత్రాంగం



లాటరీ,లక్కీ డ్రా పేరిట ఘరాన మోసం

నవతెలంగాణ - దుబ్బాక రూరల్

మండలంలో లాటరీ, లక్కీ డ్రా పేరిట ఘరాన మోసం కథనాన్ని బుధవారం నవతెలంగాణ తెలుగు దినపత్రిక ప్రచురితం చేసింది. దీంతో జిల్లా యంత్రాంగం కదిలింది. మండలంలో నిర్వాహకుల ద్వారా మోసపోయిన బాధితుల వివరాలు, ఏజెంట్ల సమాచారం సేకరించేందుకు టాస్క్ ఫోర్స్ అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

కేజీబీవీని ఇంటర్మీడియట్ వరకు పూర్తి చెయ్యాలి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తాడూరి భరత్ కుమార్



నవతెలంగాణ - కొమురవెల్లి

కొమురవెల్లిలోని కేజీబీవీని ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ప్రస్తుతం పదవ తరగతి వరకు కొనసాతున్న కేజీబీవీని ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేయాలన్నారు. దీంతో బాలికలకు రక్షణ మరింత పెరుగుతుందని తెలిపారు. దీనిపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి కొమురవెల్లి కేజీబీవీని ఇంటర్మీడియట్ వరకు పూర్తి చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటలు చేస్తామని డిమాండ్ చేశారు.

ఢిల్లీలో చైతన్య దీక్షలు

- ర్యాకం శ్రీరాములు



నవ తెలంగాణ - మిరుదొడ్డి

సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో చైతన్య దీక్షలు చేస్తామని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలీట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. అక్బర్ పేట-భూంపల్లి మండలం జంగపల్లి గ్రామంలో హలో మాల, ఛలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 7 ,8, 9 తేదీల్లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చైతన్య దీక్షలు ఢిల్లీలో నిర్వహిస్తామన్నారు. ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్‌తో పాటు జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా నుంచి పెద్ద ఎత్తున మాలలతో పాటు దళిత, గిరిజన, బహుజన సంఘాల మేధావులు తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు యాదగిరి మాల మహానాడు నాయకులు రమేష్, మల్లేశం, స్వామి, దినేష్, రజనీకాంత్ పలువురు పాల్గొన్నారు.

రైతుల కష్టాలను తన కష్టాలుగా తీర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో రూ.2 లక్షల దాకా రుణాలు మాఫీ చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం రూ. లక్ష తో సహా రెండో విడత రూ.1.5 లక్షల ఉన్న రైతుల రుణాలను ఏకపక్షంలో రైతుల అకౌంట్లో జమ చేసి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు హర్షం చేశారు. ఇలానే ఈ రైతు ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోని రైతుల కష్టాలు తీరుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల కష్టాలను తీర్చారు. కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే కాంగ్రెస్ మంత్రులకు గ్రామ గ్రామాన పాలాభిషేకం నిర్వహించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోగ్యారి భాస్కర్, శేఖర్, యాదయ్య, పర్షయ్య, హరీష్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టలను పట్టించుకోని ప్రభుత్వం


- విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెరుగు మహేష్



నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్

కాంగ్రెస్ హయాములో సంక్షేమ హాస్టల్లను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెరుగు మహేష్ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని బాలుర సంక్షేమ హాస్టల్ను సందర్శించి అనంతరం మాట్లాడారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో సమస్యలను తెలుసుకున్నామని హాస్టల్స్‌ను పర్యవేక్షించడంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్‌కి పార్టీని కాపాడుకునే దానిపై ఉన్న శ్రద్ధ విద్యాశాఖ మంత్రిని నియమించడంలో లేదని అన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, హాస్టల్ కాస్మోటిక్ చార్జెస్‌ను విడుదల చేయాలని అన్నారు. సంబంధిత శాఖలో పర్యవేక్షణ లోపం వలన విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా శాఖ మంత్రిని నియమించి అధికారుల పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పయ్యావుల శ్యామ్ యాదవ్, సురేష్, ఇషాక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పద్మశాలి ఎన్నికలు విజయవంతం చేయండి



నవతెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి ఆగస్టు 18న జరిగే ఎన్నికలలో సిద్దిపేటకు చెందిన బూర మల్లేశం నామినేషన్ బుధవారం హైదరాబాదులోని ఎల్బీనగర్ ఎన్నికల కార్యాలయంలో దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోని పద్మశాలి సభ్యులు మీ అమూల్యమైన ఓటు నాకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి అన్ని జిల్లాల వారీగా సభ్యత్వ సేకరణ చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 48 వేల సభ్యత సేకరణ జరిగిందని తెలిపారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో 3670 సభ్యుల సభ్యత్వ సేకరణ జరిగిందని, సభ్యులందరూ ఈ నెల 18న సిద్దిపేట మార్కండేయ దేవాలయంలో మీ అమూల్యమైన ఓటు బూర మల్లేశంకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, సిరిసిల్ల బాలకిషన్, బిక్షపతి, కాముని రాజేశం, రవితేజ, శ్రీహరి, ఆగయ్య, చేర్యాల వెంకన్న, పురేందర్, విట్టల్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ విడుదల

- 2024 ఆగస్టు 1 నుంచి 7 వరకు
- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

ఈ ఏడాది ప్రపంచ తల్లి పాల వారోత్సవం పోస్టర్ విడుదల చేసి, సిద్దిపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా మాతృ పాల యొక్క ప్రాముఖ్యతను, లాభాలను, ప్రతి స్త్రీకి ప్రసవం సమయంలో మద్దతు అవసరమనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం, ప్రపంచ తల్లి పాల వారోత్సవం ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించబడుతుంది. ఈ ఏడాది థీమ్ " అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం" (రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు ప్రసూతి ఆస్పత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహిద్దాం).

తల్లిపాల వారోత్సవాల లక్ష్యాలు:

ఆరోగ్య సదుపాయాలతో తల్లిపాలను ఇవ్వడంలో మద్దతు గురించి ఉన్న అంతరాలను ఆటంకాలను తెలియజేయడం., ఈ అంతరాలను, ఆటంకాలను నివారించడానికి సాధనాలు, వనరులను పంచుకోవడం, తల్లులు, శిశువులలో తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం, ఆరోగ్య నిపుణులతో చర్చించడం, చర్చించిన ఆలోచనలను నమోదు చేయడం, వాటిని హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్లు, హెల్త్ కేర్ ప్రొవైడర్లు, విధాన రూపకర్తలతో పంచుకోవడం.

కార్యక్రమాలు:

జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో వివిధ కార్యక్రమాలను చేయడం, ఐసీడీఎస్ సెక్టార్ సమావేశాలు నిర్వహించడం, ప్రభుత్వ ప్రయివేటు ఆసుపత్రిలో ప్రసవించే మహిళలందరికీ తల్లిపాలను ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయడం, ఇబ్బందులను, అంతరాలను నివారించడం, ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ల ఉమ్మడి గృహ సందర్శన నిర్వహించడం, గ్రామస్థాయిలో వీహెచ్ఎస్ఎన్డీ కార్యక్రమాలను నిర్వహించడం, పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ చేయడం, హాస్పిటల్ సందర్శనలు చేయడం, మూడవ త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కల్పించడం, గ్రామస్థాయిలో అన్నప్రాసన పై సీబీఈలను నిర్వహించడం, గృహ సందర్శనలు చేయడం, స్వయం సహాయక బృందాలతో సమావేశాలు నిర్వహించడం. ఇట్టి కార్యక్రమాలలో పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలను అందించడం, వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించేలా చూడడం, రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ 2024 ఆగస్టు 31వ తేదీన తల్లిపాల వారోత్సవాల పోస్టర్ రిలీజ్ చేశారు. దీనిలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డీపీఓ, కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, పలువురు డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

నేరస్తులపై తప్పకుండా షీట్స్ ఓపెన్ చేయాలి

- దొంగతనాల కేసులను పరిశోధన చేసి ఛేదించాలి.
- సీపీ డాక్టర్ బి.అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తరచుగా నేరాలు చేసే నేరస్తులపై తప్పకుండా షీట్స్ ఓపెన్ చేయాలని, దొంగతనాల కేసులను అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. బుధవారం సీపీ ఆఫీస్‌లో ఆమె పోలీస్ అధికారులతో ఆఫ్ ఇయర్లీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న దొంగతనాల కేసులను సీరియస్‌గా తీసుకొని టెక్నాలజీ తో పాటు, అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీలను ఏర్పాటు చేసి రెండు, మూడు నెలలకు ఒకసారి శాంతి సమావేశాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్.మల్లారెడ్డి, ఏసీపీలు మధు, సతీష్, రవీందర్, శ్రీనివాస్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సీపీ. అనురాధ పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు. సీపీ ఆఫీస్ ఆవరణ పెరేడ్ గ్రౌండ్‌లో వన మహోత్సవలో భాగంగా ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి 800 మొక్కలు నాటినట్లు తెలిపారు.

రోడ్డుపై వరినాట్లతో యువత నిరసన

- గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
- ఈ రోడ్డు బాగు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి వినతి



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

గత ప్రభుత్వ హయంలో తిమ్మాపూర్ నుంచి అందే వరకు డబుల్ రోడ్డు మంజూరైన అధికారులు నిర్మాణ పనులు చేపట్టకపోవడం శోచనీయమని, ఈ దారి గుండా ప్రయాణించే వాహనదారులు, ప్రజల అవస్థలు పట్టించుకునే నాధుడే లేరని పద్మనాభుని పల్లి గ్రామ యువత ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పద్మనాభుని పల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షానికి గుంతల్లో నీరు నిలవడంతో వరి నాట్లు వేసి యువత నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రహదారి నిర్మాణాన్ని పట్టించుకోలేదని, తాజాగా ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో వాగ్దానం చేసి గెలిచిన నాయకులు తమ గోడు పట్టించుకోవాలని, ఈ రహదారి గుండా ప్రయాణిస్తూ చాలామంది రోడ్డు ప్రమాదాలకు గురై ప్రయివేట్ ఆస్పత్రిలో లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ రోడ్డు బాగుచేస్తే ఇలాంటి దుస్థితి ఏర్పడేది కాదన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కండ్లకోయ స్వామి చరణ్, శంకర్, రాజు, రవి ,భాస్కర్, హాలీం, ముక్కపల్లి సత్తయ్య తదితరులున్నారు

గాయపడిన విలేకరిని పరామర్శించిన చైర్మన్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గజ్వేల్ వార్త విలేకరి వెంకట్ చారిని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి పరామర్శించారు. బుధవారం పట్టణంలోని పీపుల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయన వద్దకు వెళ్లి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విధి నిర్వహణ బాధ్యత అయిన జాగ్రత్తగా ముందుకు సాగాలన్నారు. అనునిత్యం రోడ్డుపై ప్రయాణిస్తూ ఆటు అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు వారధిగా పనిచేసే విలేకరులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై ఓ కార్యక్రమం ముగించుకొని తిరిగి ప్రజ్ఞాపూర్ వస్తున్నారన్నారు. అదే క్రమంలో రోడ్డు దాటుతున్న వీధి కుక్కలు సడన్‌గా బైకుకు అడ్డుగా రావడం ఈ ప్రమాదానికి కారణమైందన్నారు. తలకు బలమైన గాయం అయిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ఆరోగ్యన్ని జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సి సంతోష్ గుప్తా, మద్రి స్వామి, కొమురవేల్లి ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులపై విద్యాశాఖ, పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 804 ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను పెంచుటకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మరుగుదొడ్లు, తాగునీరు, మైనర్ రిపేర్లు, కిచెన్ షెడ్‌లు, కాంపౌండ్ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు తదితర పనులు చేపట్టారన్నారు. ఇప్పటివరకు 724 పాఠశాలలలో చేపట్టిన నిర్మాణాలను పూర్తి చేశారని, మరో 80 పాఠశాలల్లో పనులు పెండింగ్లో ఉన్నాయని, ఆగస్టు 15వ తేదీలోగా మిగిలిన 80 పాఠశాలలలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత నిర్మాణ ఇంజనీరింగ్ శాఖల అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించిన, సమర్థవంతమైన అధికారి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పి.సరోజ అంకితభావంతో విధులు నిర్వహించి, సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. బుధవారం పదవి విరమణ పొందిన జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పి.సరోజ పదవి విరమణ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సరోజ-ప్రభాకర్ దంపతులను జిల్లా కలెక్టర్, అధికారులు సన్మానించి ఆమెతో అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట నూతన జిల్లా ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో విధులు నిర్వహించి, బీసీ అభివృద్ధి శాఖతోపాటు మండల ప్రత్యేక అధికారిగా, ఋతు ప్రేమ కార్యక్రమం ఇన్చార్జిగా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంక్వయిరీ అధికారిగా బాధ్యతగా అంకితభావంతో పనిచేసి అన్నింటిని విజయవంతంగా నిర్వహించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఇలాంటి అధికారులు అరుదుగా ఉంటారని కొడియాడారు. తోటి అధికారిగా అందరితో కలువుగోలుగా ఉండడంతోపాటు కుటుంబంలో పెద్ద మనిషిగా అందర్నీ వ్యక్తిగతంగా ఆప్యాయంగా చూసుకునేవారని అన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితంలో సాధారణమని ఇలాంటి సమర్థవంతమైన అధికారులు ఎప్పటికీ గుర్తుండిపోతారని రిటర్మెంట్ అనంతరం శేష జీవితంలో సామాజిక సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగర్వాల్, శ్రీనివాస్ రెడ్డి,



డీఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య డీపీఓ దేవకీదేవి, డీఎస్సీడీఓ కవిత, సెట్విన్ అధికారి అమీనా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా సంక్షేమ అధికారి శారద, డీఎస్ఓ తనుజ, కలెక్టరేట్ ఏవో రెహమాన్, డీపీఆర్ఓ రవికుమార్, డీఎం సివిల్ సప్లై హరీష్, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీరామ్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం రాజీవ్ రహదారిపై బుధవారం జరిగిన రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన తొర్రి దర్శన్ తన మోటార్ సైకిల్ పై సొంత పని మీద మంగళవారం సిద్దిపేటకు వెళ్లి రాత్రికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో చిన్న కిస్టాపూర్ స్టేజి వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టింది. దాంతో ఆయన కింద పడి తీవ్ర గాయాలు గురయ్యాడు. వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చేసిన అమౌంట్ తీసుకొని దర్యాప్తు చేసినందుకు ఎస్ఐ తెలిపారు.

-తిమ్మారెడ్డిపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో

లారీని ఢీ కొట్టిన కారు వ్యక్తి మృతి చెందాడు. ముందు వెళ్తున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో లారి వెనకాలే ఉన్న కారు వెనుకవైపు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో బుధవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ జిల్లా కీసర నాగారం గ్రామానికి చెందిన గుడ్ల చంద్రశేఖర్ 58 కరీంనగర్‌లో ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నాడు. తన సొంత కారులో మంగళవారం కరీంనగర్ వెళ్లి తిరిగి బుధవారం ఉదయం హైదరాబాదుకు వెళుతుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో ముందుగా అతివేగంగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయగా వెనుకనే ఉన్న ఆయన కారు కంట్రోల్ కాక లారీకి ఢీకొట్టుకుంది దాంతో ఆయన ఛాతికు స్టీరింగ్ గుద్దడంతో తీవ్ర గాయాల గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

బ్యాంకు వద్ద బారులు తీరిన రైతులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేయడంతో బ్యాంకుల వద్దకు రైతులు బారులు తీరారు. ఒక్కసారిగా వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బ్యాంకులకు రైతులు తరలి రావడంతో బ్యాంక్ ప్రాంగణం రద్దీగా మారిన ఘటన మిరుదొడ్డిలో చోటుచేసుకుంది. బ్యాంకులోకి ఒక్క సారిగా రుణాలు తీసుకోవడానికి రైతులు చొచ్చుకు రావడంతో కొద్దిసే పు వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులకు సమాచారం అందించడంతో బ్యాంకు వద్దకు చేరుకొని రైతుల ను క్యూ లైన్‌లో ఉండేలా సూచనలు చేశారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో రైతు లు బ్యాంక్ వద్దకు రావడంతో ఇబ్బం దులు తలెత్తుతున్నాయని బ్యాంక్ అధికారులు తెలిపారు.

గజ్వేల్‌లో గూడ్స్ షెడ్ ఏర్పాటు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ రైల్వే స్టేషన్ వద్ద సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంబంధించిన బియ్యాన్ని ఎగుమతి పాయింట్ల షెడ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చెప్యాల రాజేశ్వరరావు (రాజు రావు) కార్తీక్ కల్లెపు నవీన్ రావు తెలిపారు. బుధవారం ఈ షెడ్‌ను రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ రాజు, స్టేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో రైల్వే సేవలు అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉంద న్నారు. దీని వల్ల కార్మి కులు, గోదాముకు సం బంధించిన ఇన్వె స్టర్లు ఒకింత సంతోషకరమైన విషయం అన్నారు. గత ప్రభుత్వం కృషి వలన గూడ్స్ షెడ్ రావడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూసీడీఎం అజారుద్దీన్, ఎస్‌డబ్ల్యూసీటీఏ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు అవగాహన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఏడీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇందిర స్త్రీల శక్తి పథకంలో రైతులకు పాడి పశువుల కొనుగోలుకు గుర్తించారన్నారు. కొనుగోలు చేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వెటర్నరీ డాక్టర్ రమేష్, ఏపీఎం శ్రీనివాస్ గౌడ్ శ్రీనిధి ఆర్ఎం, అసిస్టెంట్ మేనేజర్ నిశాంత్ రెడ్డి సీసీలు అశోక్, రవీందర్, జితేందర్, రైతులు పాల్గొన్నారు.

బేగంపేట పశువైద్యాధికారిగా దినేష్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

బెజ్జంకి మండల పరిధిలోని బేగంపేట నూతన పశు వైద్యాధికారిగా డాక్టర్ దినేష్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బోయినిపల్లి మండలం గర్షకుర్తిలో పశు వైద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి బేగంపేట పశు వైద్యాధికారిగా బదిలీపై వచ్చారు. నూతన పశు వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ దినేష్ రెడ్డిని గ్రామస్తులు శాలువ కప్పి సాధరంగా ఆహ్వానించారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం



నవ తెలంగాణ -దుబ్బాక

ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మకు బుధవారం పలువురు నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో పద్మనాభునిపల్లి మాజీ సర్పంచ్ కండ్లకొయ్య పర్శరాములు, టీజీవీపీ నాయకులు ఇస్తారిగల్ల చరణ్ తేజ, కాంగ్రెస్ నాయకులు సంపతి రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు దుబ్బాక వరప్రసాద్, పలువురున్నారు.

కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో కార్యదర్శిగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్నటువంటి మోహన్ నాయక్ కు ఎంపీడీవో జయరాం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కవి కుమార్, ఏపీవో ప్రభాకర్, కార్యదర్శి చిరంజీవి, గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ప్రసన్న రాణి గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. సిద్దిపేట నూతన కమిషనర్‌గా జీహెచ్ఎంసీలో కమిషనర్‌గా పనిచేస్తున్న బి.సంధ్య నియామకం అయినట్లు ఉత్తర్వులు వచ్చాయి.

వికలాంగులకు ఉచిత ఉపకారణాల శిబిరం

నవతెలంగాణ - సిద్దిపేట: శుక్రవారం స్థానిక టీటీసీ భవన్‌లో జిల్లా సమగ్ర శిక్ష, ఆలింకో వారి సారథ్యంలో వికలాంగులకు ఉచిత ఉపకరణాల గుర్తింపు శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో గల 18 ఏళ్లలోపు వారు తమ ఆధార్ కార్డ్ , సదరం సర్టిఫికెట్, యూనిక్ ఐడి కార్డ్, ఇన్కమ్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని తెలిపారు. ఈ శిబిరంలో గుర్తించిన వికలాంగులకు 2 నెలలలో వారికి అవ సరం అయిన ఉపకరణాలు అందించబడునని, భోజన సౌకర్యము కలదని తెలిపారు

పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ గంగాధర్ గౌడ్, ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ గంగధర్ గౌడ్, మాట్లాడుతూ గ్రామాలలో కుల, వివక్ష చూపినట్లయితే మా దృష్టికి తీసుకురావాలన్నారు. హోటల్‌లో రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలన్నారు. గ్రామంలో కులాలకు అతీతంగా అందరూ అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండాలన్నారు. అనంతరం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ బెట్టింగ్‌ల ద్వారా యువత చెడు దారిన పడుతున్నారన్నారు. పిల్లలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి కార్యదర్శి ప్రేమలత, పోలీస్ సిబ్బంది సోహెల్, నాగరాజు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీసులో బుధవారం మెడిసిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలోద 75 మంది పేషెంట్లను డాక్టర్ ప్రసాద్ వీరగంధం పేషెంట్లను పరీక్షించి వారికి అవసరమైన రూ.35,000 వేల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మరో 12 మంది పేషంట్లను వివిధ శాస్త్రచికిస్తలకై హాస్పిటల్‌కు తీసుకు వెళ్తామని డాక్టర్ ప్రసాద్ వీరగంధం, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుర్క నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రేజరేర్ న్యాలపల్లి సతీష్,పాస్ట్ ప్రెసిడెంట్ వర్గంటి నాగరాజు ,సభ్యులు సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నా రు.

బోనాల ఉత్సవాలకు గడికోట ముస్తాబు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ఆషాడ మాసం ఉత్సవాలు భాగంగా పెద్ద శంకరంపేటలోని గడికోటలో మహాకాళి దుర్గామాత అమ్మవారికి శుక్రవారం నిర్వహించే బోనాల ఉత్సవాలకు గడికోటను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. గడికోట ముందు భాగము నుంచి మెట్లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు గడికోట లోపట సైతం శుభ్రపరిచారు. శుక్రవారం ఉదయం దేవుడి (సరస్వతి శిశు మందిర్) నుంచి అమ్మవారి చిత్రపటం, తొట్టెలను, భాజా భజంత్రీలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహి స్తారన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని గడికోట ఉత్సవ సమితి సభ్యులు కోరారు.

నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం ధర్మరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుశ తిరుపతి ప్రేమలత కుమార్తె నూతన వస్త్రాలంకరణ పండగను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దాము, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బైకోని శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, లింగంపల్లి సారయ్య, ఎనుముల నాగరాజు రెడ్డి, సిరబోయిన ఆంజనేయులు, తదితరులు, పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలతో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఇస్రో శాస్త్రవేత్తల బృందంచే బుధవారం మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని సైన్స్ పై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారు కావాలన్నారు. సైన్స్ అనేది మానవాళి జీవన మనుగడకు సంబంధించి అన్ని విషయాల పరిజ్ఞానాన్ని ప్రస్తుత మానవ సమాజం అభివృద్ధి చెందిన సైన్స్ టెక్నాలజీలో జీవిస్తుందన్నారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనం పథకం ద్వారా అందిస్తున్న భోజనాల నైపుణ్యతను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పురపాలక సంఘ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ,మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయినుద్దిన్, వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు



రవీందర్ గుప్తా, రఘుపతి , జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు నేత మహేందర్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ,ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అవకాశం కల్పించండి

- **కాంగ్రెస్ యువ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా**

నవతెలంగాణ-కౌడిపల్లి

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా అవకాశం కల్పించాలని కౌడిపల్లి కౌడ శ్రీనివాస్ గుప్తా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. బుధవారం సుహాసిన్ రెడ్డి స్వగృహంలో యువకులకు అవకాశం కల్పిస్తే మండల అభివృద్ధితో పాటు ప్రజలకు ప్రతిక్షణం అండగా ఉండి ప్రజలతో అభివృద్ధి దిశగా ముందుకెళ్తామన్నారు. కౌడ శ్రీనివాస్ గుప్తకు కౌడిపల్లికి చెందిన 100 మంది యువకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి సర్పంచ్ ఎన్నికల్లో యువనాయకుడు కౌడ శ్రీనివాస్ గుప్తాకు అవకాశం కల్పించాలని మద్దతు తెలిపారు. రాష్ట్ర నాయకులు చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీనియర్ నాయకులతో మాట్లాడి యువకుల ప్రస్తావన తీసుకువస్తానని, యువకులు



ఉంటే అభివృద్ధి కూడా జరగడంతో పాటు చురుకుగా పనిచేస్తూ ప్రజలకు అండగా ఉంటారని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఎవరైనా సక్సెస్ అవుతారని ప్రజలతో కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు వెళ్లినప్పుడే రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం సుహాసిని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చంద్రం కృష్ణ గౌడ్, తిరుమలేష్, లక్ష్మణ్ యాదవ్, మక్బూల్, గ్రామ యువకులు ఉన్నారు.

ప్రపంచ తల్లి పాల వారోత్సవం

- **2024 ఆగస్టు 1 నుంచి 7 వరకు**

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రపంచ తల్లిపాల వారోత్సవం 2024 ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్నట్లు డీడబ్ల్యూఓ బ్రహ్మాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ తల్లి పాల వారోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది థీమ్ అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం అని తెలిపారు. ఆరోగ్య సదుపాయాలతో తల్లిపాలను ఇవ్వడంలో మద్దతు గురించి ఉన్న అంతరాలను ఆటంకాలను తెలియజేస్తారన్నారు. ఈ ఆటంకాలను నివారించడానికి సాధనాలు, వనరులను పంచుకోవడం, తల్లులు శిశువులలో తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం ఆరోగ్య నిపుణులతో చర్చిస్తారన్నారు. చర్చించిన ఆలోచనలను నమోదు చేయడం వాటిని హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్లు, హెల్త్ కేర్ ప్రొవైడర్లు, విధాన రూపకర్తలతో పంచుకోవడం అని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో వివిధ కార్యక్రమాలను చేయడం, ఐసీడీఎస్ సెక్టార్ సమావేశాలు నిర్వహించడం, ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రిలో ప్రసవించే మహిళలందరికీ తల్లిపాలను ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయడం, ఇబ్బందులను, అంతరాలను ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ల ఉమ్మడి గృహ సందర్శన నిర్వహిస్తారన్నారు. పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ , హాస్పిటల్ సందర్శనలు మూడవ త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కల్పించడం, గ్రామస్థాయిలో అన్నప్రాసన పై సీబీ ఈ లను గృహ సందర్శనలు, స్వయం సహాయక బృందాలతో సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఇట్టి కార్యక్రమా లలో పుట్టిన వెంటనే పాపకు ముర్రుపాలను అందించడం, వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించేలా చూడడం, రెండు ఏళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారని ఆమె తెలిపారు.



తూప్రాన్‌లో సివిల్ రైట్స్ డే

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో ఎస్సీ కాలనీలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి సివిల్ రైట్స్ డేని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ఆర్ఐ నాగరాజు మాట్లాడుతూ అంటరానితనాన్ని అరికట్టడానికి, కుల వివక్ష లేకుండా ప్రజలందరూ సమానమేనని, పట్టణంలో ఉన్న అన్ని దేవాలయాలలోకి దళితుల ప్రవేశాలకు అనుమతి కలిగి ఉన్నదని, కులం పేరుతో ఎవరు కూడా దూషించరాదని, కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి దళితులకు న్యాయం చేసే విధంగా వారి హక్కులను కాపాడడానికి సివిల్ రైట్స్ డే పరిధిలో ఉన్న చట్టాలను ఉపయోగిస్తామన్నారు. చదువుకు దూరమై బాల కార్మికులుగా కొనసాగుతున్న ఎస్సీ,ఎస్టీ



విద్యార్థులను పలు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో చేర్పించి వారికి విద్యను అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఎవరు కూడా చదువుకు దూరంగా ఉండరాదన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమం ద్వారా ఎస్సీ,ఎస్టీల హక్కులను కాపాడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్‌డబ్ల్యూఓ లింగేశ్వర్, తూప్రాన్ హాస్టల్ వార్డెన్ జనార్ధన్, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, ఎస్సీ, ఎస్టీ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓకు వినతి పత్రం**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్**

నవతెలంగాణ- మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ బాలురుల జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ అన్నారు. ఈ విద్యా ఏడాదిలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటారు. ముఖ్యంగా మూత్రశాలలు లేక, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో విద్యార్థులకు అదనపు గదులు లేకపోవడంతో ఒకే గదిలో అధిక సంఖ్యలో కూర్చుంటున్నారు. గతంలో కళాశాల కొత్తగా మంజూరైనప్పటికీ దాని నిర్మాణం చేపట్టడం లేదు వర్షాకాలం కావున



గదులు సరిపోకపోవడంతో అలాగే పక్కన ఉన్నటువంటి స్కూల్ క్లాస్ రూమ్‌లో కూర్చోవడం వల్ల వర్షపు నీరు క్లాస్ రూమ్‌లోకి వస్తున్నాయి. విద్యార్థులకు అనుగుణంగా బాత్రూంలో కట్టించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని డీఈఓ వినతి పత్రం ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వర్షిత్ రాజు పాల్గొన్నారు.